



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



కల్తీ మద్యం పాపాత్ముడు జగనే

6





అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బృందం

## పెట్రో కెమికల్‌కు..

# ఏపీ వ్యాపార గని

- దక్షిణాసియాకు చేరువలో వ్యూహాత్మక ప్రాంతంగా ఏపీ
- అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో చంద్రబాబు
- ఏపీలో పెట్టుబడులు పెట్టాలని టెక్ కంపెనీలకు ఆహ్వానం
- రెండోరోజు పర్యటనలో అబుదాబి పారిశ్రామికవేత్తలతో భేటీ



దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలున్నాయని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు. యూఏఈ పర్యటనలో భాగంగా రెండోరోజు గురువారం అబుదాబీలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఎం స్క్వేర్‌లో ఏడీఎన్‌ఓసీ గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. భేటీలో పెట్రోకెమికల్, ఇంధన, ఎల్ఎన్‌జీ, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలపై చర్చించారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడవంటి పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాల పెట్టుబడులకు అనువుగా ఉంటాయని సీఎం వివరించారు. ఏడీఎన్‌ఓసీ-ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారంపైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని భేటీలో ఇరువురు నిర్ణయించారు.

**ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్‌కు**
**ఏపీలో అపార అవకాశాలు**

- రాష్ట్రంలో కోకో ఉత్పత్తి బాగుంది... చాక్లెట్ పరిశ్రమ స్థాపించండి
- అబుదాబీ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీల్లో సీఎం చంద్రబాబు

2

సాంకేతిక, పారిశ్రామికరంగంలో భారతదేశపు భారీ పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతోన్న రాష్ట్రం.. ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు.. వ్యాపార నిర్వహణలో అసమానమైన వేగం.. -ప్రపంచ సాంకేతిక నాయకులను ఏపీవైపు చూసేలా చేస్తున్నాయని చెప్పడానికి సంతోషపడుతున్నాను. జీ42ఏఐ సీఈవో (భారత్) మునికుమార్ జైన్.. ప్రముఖ టెక్ సంస్థల నుంచి 12మంది సీఈవోలతో నిర్వహించిన నెట్‌వర్కింగ్ లంచ్, రౌండ్ టేబుల్ చర్చలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దార్శనికతను ప్రధానంగా ప్రస్తావించే అవకాశం నాకు లభించింది. నవంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో మాతో చేరాలని.. పెట్టుబడులు పెట్టేందుకు ఏపీలోని అపారమైన అవకాశాలను అన్వేషించాలని నేను కలిసిన అందరినీ ఆహ్వానించడం సంతృప్తి కలిగించింది.

## నేడు తెలుగు డయాస్పోరా

యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు మూడొవ రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం తెలుగు డయాస్పొరా జరగనుంది. దుబాయ్ లీమెరిడియన్ హోటల్‌లో సాయంత్రం 6.30కు ఏపీఎన్నార్టీ నేతృత్వంలో ప్రవాసాంధ్రులు.. సీఎం చంద్రబాబును కలుస్తారు. సమావేశానికి హాజరయ్యేందుకు యూఏఈలోని తెలుగు ప్రజలు పెద్దఎత్తున రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. యూఏఈతోపాటు కువైట్, సౌదీ అరేబియా, ఒమెన్, ఖతార్, బహ్రెయిన్‌వంటి దేశాలనుంచి ప్రవాసాంధ్రులు రానున్నారు. 2 వేలమందికి పైగా తెలుగు ప్రజలు హాజరవుతారని నిర్వాహకుల అంచనా.

యూఏఈలోని వివిధ ప్రాంతాలనుంచి బస్సులు ఏర్పాటు చేసుకుని బృందాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు డయాస్పొరాకు హాజరవుతున్నట్టు సమాచారం. ఏ దేశానికి వెళ్లినా అక్కడ ప్రవాసాంధ్రులను కలిసేందుకు డయాస్పోరా నిర్వహించడం సీఎం చంద్రబాబు అనుసరిస్తున్న సంప్రదాయం. సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పొరాకు 2000మంది హాజరు. యూఏఈ మీటింగ్‌కు అంతకంటే ఎక్కువ ప్రవాసాంధ్రులు హాజరవుతారని ఏపీఎన్నార్టీ అంచనా.



ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా గురువారం మెల్‌బోర్న్ యూనివర్శిటీని సందర్శించిన సందర్భంలో.. వర్శిటీ టాప్‌హెడ్స్‌తో ఐటీ మంత్రి నారా లోకేష్

# అప్రమత్తం!

**భారీ వర్షాలపై దుబాయ్‌నుంచే సీఎం చంద్రబాబు సమీక్ష**

రాష్ట్రంలో కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దుబాయ్‌నుంచి అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.



4

# మేధస్సును షేర్ చేసుకుందాం

- లక్ష్య సాధనకు ఏపీతో చేతులు కలపండి
- ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీలపై నైపుణ్యాభివృద్ధిలో భాగస్వామ్యం
- క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కి సహకరించాలి
- యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ సందర్శనలో మంత్రి నారా లోకేష్ అప్పీల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలతో కలిసి కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌వంటి అధునాతన సాంకేతికలపై స్థిరమైన పద్ధతుల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని మంత్రి లోకేష్ మెల్‌బోర్న్ యూనివర్శిటీని కోరారు. క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కు సహకరించాలని, ఆంధ్రప్రదేశ్‌లో రెన్యువబుల్ ఎనర్జీ, సేద్యం, ఆరోగ్యరంగాల్లో సంయుక్త పరిశోధనా కేంద్రాల ఏర్పాటుతో ఏపీ లక్ష్యాల సాధనలో భాగస్వామ్యం వహించాలని కోరారు.

(మరిన్ని కథనాలు 3వ పేజీలో)

# పెట్రో కెమికల్ రంగంలో ఏపీలో అపార అవకాశాలు

- దక్షిణాసియాకు చేరువలో వ్యూహాత్మక ప్రాంతంగా ఏపీ
- అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో చంద్రబాబు
- ఏపీలో పెట్టుబడులు పెట్టాలని టెక్ కంపెనీలకు ఆహ్వానం
- రెండోరోజు పర్యటనలో అబుదాబి పారిశ్రామికవేత్తలతో భేటీ


అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్‌జాబీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అబుదాబి (చైతన్య రథం): దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలున్నాయని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు. యూఏఈ పర్యటనలో భాగంగా రెండోరోజు గురువారం అబుదాబీలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఎ స్క్వేర్‌లో ఏడీఎన్‌ఓసీ గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. భేటీలో పెట్రోకెమికల్, ఇంధన, ఎల్ఎన్‌జీ, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలపై చర్చించారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడవంటి పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాల పెట్టుబడులకు అనువుగా ఉంటాయని సీఎం వివరించారు. ఏడీఎన్‌ఓసీ-ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారంపైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని భేటీలో ఇరువురు నిర్ణయించారు.

## అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌తోనూ భేటీ

అబుదాబీ ఛాంబర్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జీ 42 సీఈఓ మాన్సూర్ అల్ మాన్సూరీ తోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని, రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తున్నాయని సీఎం వివరించారు. కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు అమరావతి కేంద్రంగా ఉంటుందన్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరవ్వాలని సీఎం ఆహ్వానించారు. కృత్రిమ మేథ, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్‌టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జీ 42 ఇంటర్నేషనల్ సంస్థను ఏఐ డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్, స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు స్వాగతించారు.

## టెక్ కంపెనీ ప్రతినిధులతో నెట్‌వర్క్ లంచ్

అనంతరం అబుదాబీలోని పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు బృందం నెట్‌వర్క్ లంచ్ సమావేశంలో పాల్గొంది. దీనిలో జీ 42సీఈవో మను కుమార్ జైన్, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యుఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సీఈవో జయంతి కనాని, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సీఈవో యశిష్ దహియా, ఇన్స్యూరెన్స్ మార్కెట్ సీఈవో అవినాష్, ఇన్నార్ట్స్ సీఈవో అజార్ ఇక్బాల్, జీఐఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, ఇన్సెప్షన్ సీఈవో ఆశీష్ కోషి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే లక్ష్యాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -మెషిన్ లెర్నింగ్, ఫిన్ టెక్, హెల్త్ టెక్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్‌వంటి రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సూచించారు. త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఏపీలో ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామన్నారు. యూఏఈలో టెక్నాలజీ ఆధారిత కంపెనీలతో సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏపీలో భవిష్యత్ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. పర్యటనలో మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, టీజీ భరత్‌తో పాటు పరిశ్రమలశాఖ, ఈడీబీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో భేటీలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు



అబుదాబీలో పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల సీఈఓలతో నెట్వర్కింగ్ లంచ్ మీటింగ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి

# ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్‌పై దృష్టిపెట్టండి

- పెట్టుబడులకు ఈ రంగాలు ఏపీలో అనుకూలం
- రాష్ట్రంలో కోకో ఉత్పత్తి బాగుంది... చాక్లెట్ పరిశ్రమ స్థాపించండి
- అబుదాబీ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీల్లో సీఎం చంద్రబాబు

అబుదాబి (చైతన్య రథం): యూఏఈలోని రెండోరోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అబుదాబిలోని వివిధపారిశ్రామికవేత్తలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఏయే ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయనే అంశాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అపెక్స్ ఇన్వెస్ట్మెంట్స్, మస్దార్, అగ్తియా గ్రూప్, లులు గ్రూప్‌వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు విడివిడిగా భేటీ అయ్యారు. ఎనర్జీరంగంలో పెట్టుబడులు పెట్టాలని అపెక్స్ ఇన్వెస్టిమెంట్ ఛైర్మన్ ఖలీఫా ఖౌరీ, మస్దార్ సీఈఓ మొహమ్మద్ జమీల్ అల్ రమాహీని ముఖ్యమంత్రి కోరారు. విశాఖలో అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ వస్తున్న నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టామని అపెక్స్, మస్దార్ సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు. ఈ క్రమంలో బ్యాటరీ స్టోరేజ్ రంగంలో పెట్టుబడులపై అపెక్స్ ప్రతినిధులు చర్చించారు. సూపర్ కెపాసిటర్స్ రంగంలో పేరొందిన అపెక్స్ సంస్థను ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని సీఎం ఆహ్వానించారు. ఈమేరకు సూపర్ కెపాసిటర్ ఉత్పత్తులను రాష్ట్రానికి పంపాలని అపెక్స్ ప్రతినిధులను సీఎం కోరిన మీదట... సూపర్ కెపాసిటర్ ప్రొడెక్టును పంపేందుకు అపెక్స్ ప్రతినిధులు అంగీకరించారు. ఇక ఆతిథ్య రంగంలోనూ పెట్టుబడులు పెట్టాలని ఎపెక్స్ సంస్థను సీఎం ఆహ్వానించారు. సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని మస్దార్ సీఈఓను చంద్రబాబు ఆహ్వానించారు. ఇక అగ్తియా గ్రూప్ సీఈఓతో సల్మీన్ అలమేరీ, లులు గ్రూప్ ఛైర్మన్ యూసఫ్ అలీతో జరిపిన వేర్వేరు భేటీల్లో ఫుడ్ ప్రాసెస్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆ రెండు సంస్థలను సీఎం ఆహ్వానించారు. ఏపీలో కోకో ఉత్పత్తి బాగుంటుందని... తమ దగ్గర చాక్లెట్ పరిశ్రమ పెట్టే అంశంపై ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి అగ్తియా గ్రూప్‌కు సూచించారు. అలాగే గల్ఫ్ దేశాలనుంచి పారిశ్రామిక వేత్తలను తీసుకుని విశాఖ పెట్టుబడుల సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించారు.



లులు గ్రూప్ ఛైర్మన్ యూసఫ్ అలీతో నిర్వహించిన సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు



మస్దార్ సంస్థ ప్రతినిధులతో భేటీలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఎనర్జీ, హాస్పిటాలిటీ రంగంలో ప్రముఖ సంస్థ అపెక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఛైర్మన్ ఖలీఫా కౌరీతో భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు.



అగ్తియా గ్రూప్ సీఈఓ సల్మీన్ అల్మేరీతో సమావేశమైన సీఎం చంద్రబాబు

# మేధను ఇచ్చిపుచ్చుకుందాం!

- రాష్ట్రాభివృద్ధి లక్ష్య సాధనకు ఏపీతో చేతులు కలపండి
- ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీలపై నైపుణ్యాభివృద్ధిలో భాగస్వామ్యం
- క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కి సహకారం అందించండి
- యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ సందర్శనలో మంత్రి నారా లోకేష్



ఆస్ట్రేలియా (మెల్‌బోర్న్): రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం (యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్)ను సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మా జాన్సన్, డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (గ్లోబల్, కల్చర్ అండ్ ఎంగేజ్‌మెంట్) ప్రొఫెసర్ మైఖేల్ వెస్లీ, డీన్ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ జెన్నీఫర్ బాలింట్, డీన్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ మారెక్ టెసార్, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ ఐటీ ప్రొఫెసర్ అంపలవనపిళ్లై (థాస్) నిర్మలథాస్, డీన్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ మోయిరా ఓ'బ్రియన్ తదితర ఎగ్జిక్యూటివ్‌లు లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్వాంటమ్ పరిశోధనలు, ఉపాధ్యాయ శిక్షణపై వర్సిటీ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేష్ చర్చించారు.

ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మా జాన్సన్ మాట్లాడుతూ... 1853లో స్థాపితమైన మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం ఆస్ట్రేలియాలో అగ్రస్థానంలో ఉందన్నారు. క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ 2025లో అంతర్జాతీయంగా 13వ స్థానాన్ని సంపాదించిందని తెలిపారు. ప్రస్తుతం 55వేల మందికి పైగా విద్యార్థులు తమ యూనివర్సిటీలో చదువుతున్నారన్నారు. పరిశోధన, విద్యా నాణ్యత, సామాజిక భాగస్వామ్యం రంగాల్లో పేరొందిన తమ విశ్వవిద్యాలయం... ఆవిష్కరణలు, ప్రపంచ భాగస్వామ్యాలు, స్థిరత్వం, సామాజిక ప్రభావవంటి అంశాలపై దృష్టిసారించిందని తెలిపారు. మెల్‌బోర్న్ నగరంలో ఐదు క్యాంపస్‌లతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాం. అంతర్జాతీయ సహకారంపై కేంద్రీకృతమైన ప్రపంచ వ్యూహంతో తాము ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు.

భారత్‌లోని న్యూ ఢిల్లీలో మెల్‌బోర్న్ గ్లోబల్ సెంటర్ భాగస్వామ్యం, పరిశోధన, అనుసంధాన కార్యక్రమాలకు వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని శూలిని విశ్వవిద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధనా మండలితో సహా ఐదుకు పైగా భారతీయ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం కలిగి ఉన్నాం. భారతీయ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ భాగస్వాములను అనుసంధానిస్తూ విద్య, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తున్నాం. భారతదేశంలో బోధనా క్యాంపస్ లేకుండా స్థానిక భాగస్వామ్యాల ద్వారా ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్, డ్యూయల్ డిగ్రీలు, సంయుక్త పరిశోధన కార్యక్రమాలను అందిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఎమ్మా జాన్సన్ తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలతో కలిసి కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతికలపై స్థిరమైన పద్ధతుల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కు సహకరించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో రెన్యువబుల్ ఎనర్జీ, వ్యవసాయం, ఆరోగ్యరంగాల్లో సంయుక్త పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భాగస్వామ్యం వహించండి. పంట దిగుబడులు, వాటర్ మేనేజ్‌మెంట్, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంపై ఏపీలోని ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయంతో కలిసి పరస్పర సహకారంతో పరిశోధనలు నిర్వహించండి. స్థానిక సంస్థలను భాగస్వాములుగా చేసి డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్, టెలీ మెడిసిన్ ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపర్చేందుకు సహకారం అందించండి. స్మార్ట్ సిటీ ప్లానింగ్, వ్యర్థ నిర్వహణ, పునరుత్పాదక శక్తిరంగాల్లో నైపుణ్యాలను పంచి ఆంధ్రప్రదేశ్ పటణాభివృద్ధి లక్ష్యాల సాధనకు మద్దతుగా నిలవాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.




# ఏపీలో హెరిటేజ్ టూరిజం



- వారసత్వ పర్యాటక అభివృద్ధికి సహకరించండి
- క్రికెట్, హాకీల్లో ఉమ్మడి శిక్షణ, ఫ్రెండ్లీ మ్యాచ్‌లు నిర్వహిద్దాం
- విక్టోరియా టూరిజం, స్పోర్ట్స్ మంత్రితో భేటీలో మంత్రి లోకేష్

ఆస్ట్రేలియా (మెల్‌బోర్న్): విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్‌ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వారసత్వ పర్యాటకంలో విక్టోరియా ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్‌లో పాపికొండలు, విశాఖ బీచ్‌వంటి సుందరమైన ప్రదేశాలు న్నాయి. గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్‌కు విక్టోరియా నైపుణ్యాన్ని ఏపీకి అందించండి. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్‌పై కలిసి పనిచేయండి అని ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్‌లో 1053 కి.మీ.ల సువిశాల తీరం ఉంది. విక్టోరియా పోర్టు ఫిలిప్ బే ప్రాజెక్టు తరహాలో వాతావరణ సాంకేతికతను ఉపయోగించి ఏపీలో తీరప్రాంత స్థితిస్థాపకతపై ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టండి. విక్టోరియా సర్క్యులర్ ఎకానమీకి చేయూతనిస్తున్న వ్యర్థాల నిర్వహణ, కార్బన్ న్యూట్రల్ టూరిజం తరహా ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేయండి. విక్టోరియా మెల్‌బోర్న్ గ్రాండ్ ప్రిక్స్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ ఈవెంట్ల నిర్వహణకు సహకారం అందించండి. ఏపీలోని ఈవెంట్ మేనేజ్‌మెంట్ నిపుణులకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలంటూ లోకేష్ కోరారు.

ఆంధ్రప్రదేశ్/ విక్టోరియాలలో క్రికెట్, హాకీవంటి క్రీడలకు సంబంధించి ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్‌లు నిర్వహించాలని సూచించారు. స్పోర్ట్స్ సైన్స్‌పై ఏపీ-విక్టోరియా నడుమ స్టూడెంట్ ఎక్స్ఛేంజి కార్యక్రమాలకు సహకారం అందించండి. విక్టోరియా అడ్వెంచర్ టూరిజం గవర్నెన్స్ (ఆల్పిన్ నేషనల్ పార్క్) తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోని అరకు (ట్రెక్కింగ్), పులికాట్ (వాటర్ స్పోర్ట్స్) అభివృద్ధికి చేయూతనివ్వండి. విక్టోరియా సంస్థల ద్వారా అడ్వెంచర్ గైడ్స్/ రేంజర్ల సర్టిఫికేషన్, నైపుణ్యాభివృద్ధికి సహకారం అందించండి. విక్టోరియాలోని ఆఫ్ షోర్ విండ్, సోలార్ రెన్యువబుల్ ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏపీలో యువతకు గ్రీన్ జాబ్స్‌పై స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.



# విశాఖలో జీసీసీ పెట్టండి

**బుపా సీఓఓ బిజల్ సెజ్ పాల్‌కు మంత్రి లోకేష్ ప్రతిపాదన**



ఆస్ట్రేలియా (మెల్‌బోర్న్): బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్ అండ్ ఇన్స్యూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి (హెడ్, ఎంటర్ ప్రైజ్ ఇంటిలిజెన్స్)లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్‌లో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో శరవేగంగా విస్తరిస్తున్న విశాఖలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. బుపా సీఓఓ బిజల్ సెజ్ పాల్ మాట్లాడుతూ... లండన్ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆరోగ్య బీమా, డిజిటల్ ఆరోగ్యసేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్‌లలో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోమ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆస్ట్రేలియా, హాంగ్ కాంగ్‌తో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తాము బలమైన ఉనికి కలిగి ఉన్నట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్‌కు హామీ ఇచ్చారు.

# అనుక్షణం.. అప్రమత్తం!



- ప్రజలకు ఇబ్బందిలేకుండా తగిన చర్యలకు ఆదేశం
- భారీ వర్షాలపై దుబాయ్‌నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్య రథం): బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడన ప్రభావంతో రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో భారీనుండి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్త మైంది. రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా పలువురు మంత్రులు వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిపై సంబంధిత జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షలు నిర్వహించి అప్రమత్తం చేశారు.

## దుబాయ్‌నుంచి సీఎం సమీక్ష

రాష్ట్రంలో కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దుబాయ్ నుంచి అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిపై సీఎస్ మరియు ఆర్టీజీ అధికారుల నుంచి సమాచారం తీసుకున్నారు. యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలని సూచిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కాల్వలు మరియు చెరువుల గట్లు బలహీనంగా ఉన్నచోట్ల పటిష్ట పర్చాలని ఆదేశించారు. అంటు వ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు.

---

నేడు యూఏఈ వాణిజ్య, ఆర్థిక మంత్రులతో

## ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

- వరుసగా 3వ రోజూ పారిశ్రామిక ప్రతినిధులతో భేటీలు
- ఏపీ డయాస్పోరాతో ప్రవాసాంధ్రులతో సమావేశం

అబుదాబి (చైతన్య రథం): రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు, విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు ఉద్దేశించిన యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటన శుక్రవారంతో ముగియనుంది. పర్యటన చివరి రోజూ యూఏఈలోని ప్రముఖ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో సీఎం వరుసగా భేటీ కానున్నారు. ఉదయం యుఏఈ విదేశీ వాణిజ్య మంత్రి థానీ బిన్ అహ్మద్ అల్ జయూదీతో భేటీ అవుతారు. అనంతరం యుఏఈ ఆర్థిక, పర్యాటక మంత్రి అబ్దుల్లా బిన్ తూక్ అల్ మార్రీతో ఏపీలో పెట్టుబడులకున్న అవకాశాలపై చర్చిస్తారు. అలాగే, ఎమిరేట్స్ ఎయిర్‌లైన్ ఛైర్మన్, సీఈఓ షేక్ అహ్మద్ బిన్ సయీద్ అల్ మక్తూమ్‌తో సమావేశమవుతారు. మధ్యాహ్నం దుబాయ్‌లోని గ్రాండ్ హయత్ హోటల్‌లో పెట్టుబడిదారులతో సమావేశం కానున్నారు. దుబాయ్ వర్చువల్ అసెట్స్ రెగ్యులేటరీ అథారిటీ వైస్ ఛైర్‌పర్సన్ దీప రాజా కార్పన్, క్రౌన్ ఎల్ఎన్‌జీ సీఈఓ స్వపన్ కటారియా, కార్పోనాటిక్, ట్రిస్టార్ గ్రూప్, ఆస్టర్ గ్రూప్ ప్రతినిధులతోనూ చర్చలు జరుపుతారు. ఎల్ఎన్‌జీ, లిక్విడ్ పెట్రోలియం, హెల్త్‌కేర్, వర్చువల్ అసెట్స్‌వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలను సీఎం వివరించనున్నారు. సాయంత్రం బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. దీనికి ఎమిరేట్స్ పోస్ట్ గ్రూప్, దమాక్ ప్రాపర్టీస్, బ్రూక్‌ఫీల్డ్ ప్రైవేట్ క్యాపిటల్, దమాక్ గ్రూప్, గ్లోబల్ వెంచర్స్, బ్రిడ్జ్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ తదితర కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. అనంతరం దుబాయ్‌లోని మెరిడియన్ హోటల్‌లో ప్రవాస తెలుగు వారితో జరిగే ఏపీ డయాస్పోరా సమావేశానికి హాజరై ప్రసంగిస్తారు. దుబాయ్, గల్ఫ్ దేశాల్లోని తెలుగువారు ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి రానున్నారు. అదే రోజు రాత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వదేశానికి తిరుగు ప్రయాణమవుతారు.

---

ఫార్మసీ, పారా మెడికల్ కోర్సుల్లో

## పాఠ్య ప్రణాళికల వృద్ధికి సహకరించండి



- గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, తాగునీటి సరఫరాపై ఉమ్మడి పరిశోధనలు చేపడదాం
- టాస్మానియా యూనివర్సిటీ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ

ఆస్ట్రేలియా (మెల్బోర్న్): యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియాను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ సందర్శించారు. మంత్రి లోకేష్‌కు యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మకాలజీ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టాస్మానియా విశ్వవిద్యాలయ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నటాలి బ్రౌన్ మాట్లాడుతూ...తమ యూనివర్సిటీకి టాస్మానియా, హెూబర్ట్, లాన్సెస్టన్, సిడ్నీలలో క్యాంపస్‌లు ఉన్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా టాప్ 2లో టాస్మానియా ఉంది. యూనివర్సిటీలో మొత్తం 40వేలమందికి పైగా విద్యనభ్యసిస్తుండగా,అందులో 15వేలమంది అంతర్జాతీయ విద్యార్థులు. ఆస్ట్రేలియా క్లైమాటిక్ యాక్షన్ (ది ఇంపాక్ట్ ర్యాంకింగ్), మెరైన్/ అంటార్కిటిక్ సైన్స్, ఓషనోగ్రఫీలో ప్రపంచవ్యాప్తంగా తమ యూనివర్సిటీ నెం.1 స్థానంలో ఉందని చెప్పారు. ఫార్మసీ, నర్సింగ్ గ్రామీణ ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో వివిధ కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది యూనివర్సిటీలో 1500మంది భారతీయ విద్యార్థులు ఐటి, ఇంజనీరింగ్, హెల్త్ సైన్స్, బిజినెస్ కోర్సుల్లో చేరారన్నారు. "భారతీయ విద్యార్థులకు టాస్మానియన్ ఇంటర్నేషనల్ స్కాలర్ షిప్‌లు అందిస్తున్నాం. రెన్యువబుల్ ఎనర్జీ, వాతావరణ స్థితిస్థాపకతపై ఐఐటిలతో కలసి ఉమ్మడి ప్రాజెక్టులు చేపట్టాం. భారతీయ విశ్వవిద్యాలయాలతో కలసి ఇంజనీరింగ్ క్రెడిట్ ట్రాన్స్‌ఫర్‌వంటి పాత్ వే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. భారతీయ విద్యార్థులకు టాస్మానియన్ పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ కల్పిస్తున్నాం. మా యూనివర్సిటీలో విద్యనభ్యసించిన 5వేలమందికిపైగా పూర్వవిద్యార్థులు ఇన్ఫోసిస్, టీసీఎస్, అపోలో హాస్పటల్స్‌వంటి సంస్థల్లో కీలకస్థానాల్లో పనిచేస్తున్నారు. నర్సింగ్ విద్యకు సంబంధించి కేరళతో పలు భారత రాష్ట్రాలతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నామని డిప్యూటీ వైస్ ఛాన్సలర్ నటాలీ బ్రౌన్ తెలిపారు.

మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా (ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠిన అక్రిడేషన్ వ్యవస్థల తరహాలో) ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికల అభివృద్ధికి సహకారం ఇవ్వాలని కోరారు. ఆయా కోర్సులకు సంబంధించిన శిక్షణలో డిజిటల్ హెల్త్ టూల్స్ అనుసంధానించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీ ఫార్మా/ హెల్త్ కే నెట్‌వర్క్‌ను అందించి పరిశ్రమ భాగస్వామ్యాలకు సహకరించాలని కోరారు. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, తాగునీటి సరఫరాపై ఏపీలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియా మారుమూల కమ్యూనిటీలపై దృష్టిసారిస్తూ ఉమ్మడి పరిశోధనలు నిర్వహించండి. ఏపీలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థుల కోసం స్టూడెంట్/ ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజి కార్యక్రమాలు చేపట్టండి. ఏపీలో జర్మన్ భాష ఆధారిత నర్సింగ్ ప్రోగ్రామ్ మాదిరిగా ఆస్ట్రేలియా మా విద్యార్థుల ప్లేస్‌మెంట్ కోసం స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను నిర్వహించండి. ఆస్ట్రేలియా అర్హతలకు అనుగుణంగా ఏపీ ఫార్మసీ విద్యార్థుల స్కిల్ సర్టిఫికేషన్స్‌ను బెంచ్ మార్కు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

---



## మదపుటేనుగుల దాడుల నిరోధంపై దృష్టిపెట్టండి

- ఏనుగుల కదలికలపై నిరంతర నిఘా అవసరం
- రాష్ట్ర సీతాకోక చిలుకగా తిరుమల లిమినియేసి బ్లూ టైగర్ గుర్తింపునకు ప్రతిపాదన
- రాష్ట్ర వన్య ప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్

మంగళగిరి (చైతన్య రథం): పార్వతీపురం మన్యం జిల్లా సరిహద్దు ప్రాంతానికి ఒడిశా వైపునుంచి వస్తున్న మదపుటేనుగుల సమస్యను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. మన్యంలో ఏనుగుల సంచారంవల్ల జరుగుతున్న పంట నష్టం, ప్రాణ నష్టంపై నివేదిక ఇవ్వాలని సూచించారు. మదపుటేనుగు గుంపుల జాడను ఎప్పటికప్పుడు తెలుసుకుని పంటలకు నష్టం వాటిల్లకుండా వాటిని మళ్లించే ఏర్పాట్లు చేయాలన్నారు. గురువారం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన రాష్ట్ర వన్య ప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు తీసుకోవాల్సిన అటవీ అనుమతులు, ఉత్తరాంధ్ర ప్రాంతంలో మనుషులు, జంతువుల మధ్య జరుగుతున్న సంఘర్షణలను తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పార్వతీపురం మన్యంజిల్లా సరిహద్దుల్లో మదపుటేనుగుల సంచారం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఒడిశావైపు రాష్ట్రంలో ప్రవేశించిన రెండు గుంపులు పంటలను ధ్వంసం చేస్తున్నాయని క్షేత్రస్థాయి నుంచి తెలిసింది. రైతుల ఇబ్బందుల దృష్ట్యా ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలి. ట్రాకర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా వాటిని తిరిగి అడవిలోకి మళ్లించాలి. ఒడిశా వైపు నుంచి వస్తున్నాయి కాబట్టి అవసరమైతే ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వాటిని వెనక్కి పంపే విధంగా చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.

రాష్ట్ర పరిధిలో పలు జాతీయ రహదారుల నిర్మాణానికి అటవీ భూములు అవసరం. అటవీ భూములతోపాటు ఎకో సెన్సిటివ్ జోన్, టైగర్ రిజర్వ్ జోన్ పరిధిలోని భూములను సేకరించాల్సి ఉంది. బద్వేల్, నెల్లూరు మధ్య 67వ నంబర్ నాలుగు లైన్ల జాతీయ రహదారి నిమిత్తం 34.67 హెక్టార్ల అటవీ భూమి అవసరం ఉంటుందని అధికారులు తెలియజేశారు. ఈ ప్రాంతం ఎకో సెన్సిటివ్ జోన్‌లో ఉంది. ఈ భూములను బదిలీ చేసేందుకు జాతీయ వన్య ప్రాణి బోర్డు స్టాండింగ్ కౌన్సిల్ అనుమతి కోసం పంపించనున్నాం. బెంగళూరు, కడప, విజయవాడ ఎక్స్‌ప్రెస్ కారిడార్ కోసం నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌తో పాటు వెంకటేశ్వర నేషనల్ పార్క్ నుంచి 40.86హెక్టార్లు భూమిబదిలీ చేసేందుకు నేషనల్ టైగర్ కన్జర్వేటివ్ అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇండియా అనుమతులతోపాటు జాతీయ వన్య ప్రాణి బోర్డుకు నివేదిక అందజేయనున్నాం. ఈనెల 29న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జాతీయ వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీసమావేశానికిపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని పవన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కనిపించే అరుదైన సీతాకోక చిలుక అయిన తిరుమల లిమినియేసి బ్లూ టైగర్ సీతాకోక చిలుకను... రాష్ట్ర సీతాకోక చిలుకగా గుర్తించాలని జాతీయ వన్య ప్రాణి బోర్డు ప్రతిపాదన పంపుతున్నామన్నారు.సమావేశంలో అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం మల్లికార్జున నాయక్, పీసీసీఎఫ్,చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ డాక్టర్ పి.వి.చలపతి రావు, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, పశు సంవర్ధకశాఖ డైరెక్టర్, అడిషనల్ డిజి ఎన్ మధుసూదన్ రెడ్డి, శాస్త్రవేత్తలు దీపా జైశ్వాల్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం, బెల్టుషాపులపై ఉక్కుపాదం

- 2014-19లోనే ట్రాక్ అండ్ ట్రేస్ తీసుకొచ్చాం
- జగన్‌రెడ్డి వచ్చాకే నాశనం చేసి కల్తీ అమ్మారు
- ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై నెట్టే కుట్రలు
- ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే తోలు తీస్తాం
- 80 శాతం మద్యం అమ్మకాలు డిజిటల్ పేమెంట్ల పారదర్శకతకు నిదర్శనం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- ఎక్సైజ్ సురక్ష యాప్ పోస్టర్ ఆవిష్కరణ
- పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్




విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో కల్తీ మద్యం తయారు చేసినా, బెల్టు షాపులు నడిపినా తోలు తీస్తామని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. పాత గాజువాక సర్కిల్‌లో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, ఎక్సైజ్ అధికా రులతో కలిసి ఎక్సైజ్ సురక్షా పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం గాజువాకలోని మద్యం షాపులో మద్యం బాటిళ్లను స్కాన్ చేశారు. మద్యం కల్తీపై వైసీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తప్పు జరిగే అవకాశం కూడా లేకుం డా చేయడమే లక్ష్యంగా ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకొచ్చాం. 2014-19 లోనే ట్రాక్ అండ్ ట్రేస్ విధానం తీసుకొచ్చి కల్తీ అనే మాటకు తావు లేకుండా చర్యలు తీసుకున్నాం. జగన్‌రెడ్డి అధికా రంలోకి వచ్చాక ట్రాక్ అండ్ ట్రేస్ విధానం నాశనం చేసి కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. కల్తీ కారణంగా పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం దిగుమతి చేసుకున్నారు. కల్తీ మద్యం తయారు చేసి ఐదేళ్లలో దాదాపు 30 వేలమంది ప్రాణాలు తీశారు. గత ఐదేళ్లు కల్తీ మద్యం తయారు చేసి.. ఇప్పుడూ అదే విధంగా తయారు చేస్తే.. ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. మద్యం కల్తీ మాఫియాను వెనకుండి నడిపిస్తున్నది వైసీపీ నేతలేనని తెలియడంతో మిన్నకుండిపోయారు. మొలకలచెరువు కేసు విచారణ పారదర్శకంగా జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక పారద ర్శకంగా మద్యం పాలసీని అమలు చేశాం. జాతీయ, అంతర్జాతీ య మద్యం బ్రాండ్లను పునరుద్ధరించాం. ప్రభుత్వంపై ప్రజల్లో సదాభిప్రాయంపై పక్కదారి పట్టించేందుకు కుట్ర చేస్తున్నారు. ప్రతి నాలుగు మద్యం బాటిళ్లలో ఒకటి కల్తీ అంటున్న జగన్‌రెడ్డి ఎక్కడుందో నిరూపించాలని డిమాండ్ చేశారు. మద్యాన్ని పూర్తిగా నిషేధించిన తర్వాతే ఓట్లు అడుగుతా అన్న జగన్‌రెడ్డి కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీశారు. అలాంటి వ్యక్తికి మనల్ని ప్రశ్నించే అర్హతే లేదన్నారు. ఇప్పటి వరకు లక్షా 20 వేల మంది ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారని, దాదాపు 3 లక్షల బాటిళ్లు స్కాన్ చేశారు. అదే సమయంలో రోజువారీ కొనుగోళ్లలో 80 శాతం డిజిటల్ పేమెంట్ల రూపంలో జరుగుతున్నాయని పేర్కొ న్నారు. రాష్ట్రంలో ఇప్పటికే బెల్టు షాపులను నిర్మూలించామని.. ఎవరైనా కల్తీ మద్యం తయారు చేసినా, బెల్టు షాపులు నిర్వహిం చినా ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

# మెడికల్ కాలేజీలపై జగన్ అబద్ధాలు

- పీపీపీతో విద్యార్థులకు న్యాయం
- ఎమ్మెల్యే నసీర్ అహ్మద్




మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో వైద్య విద్యను విస్తృతం చేయాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో కొత్తగా 10 మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తెలిపారు. జగన్‌రెడ్డి హయాంలో వైద్య విద్య రంగం పూర్తిగా స్థంభించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ప్రచార ఆర్భాటాలు తప్ప జగన్ ఒక్క మెడికల్ కాలేజీని కూడా పూర్తిస్థాయిలో నిర్మించలేకపోయారని దుయ్యబట్టారు. పీపీపీ విధానం దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని, రాష్ట్రంలో కూడా అదే నమూనా ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ పద్ధతిలో ప్రభుత్వమే కళా శాలలు, ఆసుపత్రులు నడిపిస్తుందని, ప్రైవేటు రంగం కేవలం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాత్రమే సహకరిస్తుందని తెలిపారు. జగన్ ప్రచారం చేస్తున్నట్టుగా భూములు శాశ్వతంగా ప్రైవేటు వారికి ఇస్తున్నారని చెప్పడం అబద్ధమని అన్నారు. జీవో నంబర్ 590 ప్రకారం కేవలం లీజు పద్ధతిలో 33 సంవత్సరాలు మాత్రమే ఇవ్వబడుతుందని, ఆ తర్వాత తిరిగి ప్రభుత్వానికి వస్తా యని స్పష్టం చేశారు. రాబోయే రెండు సంవత్సరాల్లో 1750 మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయని, అందులో 220 కొత్త సీట్లు చేరనున్నాయని చెప్పారు. వాటిలో 110 సీట్లు కన్వీనర్ కోటా లో మెరిట్ విద్యార్థులకు లభిస్తాయని వెల్లడించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రిజర్వేషన్ల ప్రకారం అవకాశాలు కల్పిస్తా మని తెలిపారు. జగన్ ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన రూ.630 కోట్ల నిధులను సరిగ్గా వినియోగించకపోవడం వల్ల కాలేజీలు పూర్తి చేయలేదని విమర్శించారు. జగన్ హయాంలో వైద్య విద్య కుంటు పడింది, కానీ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కొత్త అవకాశాలను తెస్తుందన్నారు. మద్యం విషయంలో జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాల ను ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో ఒక్క బాటిల్‌కి అయినా క్యూఆర్ కోడ్ పెట్టి అమ్మారా? అని ప్రశ్నించారు. గతంలో నకిలీ మద్యం వల్ల జంగారెడ్డిగూడెంలో 27 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేశారు. మద్యం వ్యాపారిగా పనిచేసిన జగన్‌రెడ్డి ఈరోజు నీతి వాక్యాలు చెబుతుండటం దురదృష్టకరమని మండిప డ్డారు. నకిలీ మద్యం తయారీలో పాల్గొన్న ముఠా మేస్త్రి జోగి రమేశ్ జగన్‌కు సన్నిహితుడన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల భద్రత కోసం 'సురక్ష యాప్' ద్వారా నకిలీ మద్యం విక్రయాలను అరికట్టే చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజల్ని మభ్యపెట్టే జగన్ అబద్ధాలకు ఇక ప్రజలే సమాధానం చెబుతారని హితవు పలికారు.

# చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రానికి పెట్టుబడులు

- 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీకి ఊతం
- విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానమే లక్ష్యం
- 20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అనుకూల వాతావరణం ఉన్నందువల్లే పెట్టుబడులు భారీ స్థాయిలో వస్తున్నాయని 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సూపర్ ఫాస్ట్ సర్కార్ పాలన ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఊతం ఇచ్చేలా పెట్టుబడుల ఆకర్షణ నేడు జరుగుతున్నదని తెలిపారు. గురువారం సచివాలయంలోని తన చాంబరులో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ 2019 ముందే అదానీ డాటా సెంటర్ అంకురార్పణ జరిగినదని, అయితే 2019 - 24 మధ్య ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 888.13 మిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను మాత్రమే సాధించడం జరిగిందని, అయితే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం లో ఒక్క గూగుల్ డాటా సెంటర్ నుంచి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి సాధించడం జరిగిందన్నారు. 2024-25 సంవత్సరానికి అన్ని రకాల పెట్టుబడులు 4.47 లక్షల కోట్ల రూపాయలు వచ్చి నా, అందులో విదేశీ పెట్టుబడులు 233.14 మిలియన్ డాలర్లు మాత్రమే ఉండడానికి గత ప్రభుత్వ పెట్టుబడుల ప్రతికూల వాతా వరణమే కారణమన్నారు. 2024 అనంతరం ఒక వైపు కేంద్రం లోని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సమయో చిత సహాయం, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సమన్వయం, పెట్టుబడుల కోసం ఐటీ శాఖ మంత్రి లోకేష్ నిరంతర కసరత్తు కలిసి నేడు ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అతి పెద్ద విదేశీ పెట్టుబడుల గమ్యస్థానంగా అవత రించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో ముందుకు దూసుకెళుతున్నాయన్నారు. విశాఖ కేం ద్రంగా ఉత్తరాంధ్ర రాష్ట్ర ఆర్థిక రాజధానిగా దేశీయ..విదేశీ పెట్టు బడుల ఆకర్షణ, రాయలసీమలో కోపర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్లు, డ్రోన్ పార్క్ వంటి వస్తు తయారీ పరిశ్రమల హబ్‌గా, హార్టికల్చర్ జోన్‌గా అభివృద్ధి, మధ్య ఆంధ్రలో రాజధాని అమరా వతి నిర్మాణం, క్వాంటం వ్యాలీ, రామాయపట్నం, మచిలీపట్నం పోర్ట్ నిర్మాణం, బీపీసీఎల్, ఇండోసోల్ వంటి పరిశ్రమలు ఏర్పాటు తో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధితో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం మోదీ సహాయ సహకారాలతో దూసుకెళ్తుందన్నారు. రాష్ట్రంలో 18 నెలల కూటమి ప్రభుత్వం 11 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం డబుల్ ఇంజిన్ సర్కార్ సాధిం చిన విజయం అన్నారు. 2047 నాటికి సగటున 15 శాతం వృద్ధితో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ అవతరించే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి వికసిత్ భారత్‌లో కీలక భాగస్వామ్యం కావాలని సీఎం చంద్రబాబు పని చేస్తున్నారన్నారు.

### వికసిత్ విశాఖ లక్ష్యంతో కార్యాచరణ

వైజాగ్ నుంచి 1 ట్రిలియన్ డాలర్ల జీఎస్‌డీపీ లక్ష్యమని మంత్రి లోకేష్ సంకల్పం సాధ్యమేనన్నారు. ఐటీ, ఐటీ ఆధారిత రంగం, ఫార్మా, హైడ్రో పవర్ వంటి గ్రీన్ ఎనర్జీ, మిట్టల్ వంటి కొత్త ఉక్కు పరిశ్రమలు, ఎగుమతులు దిగుమతుల కోసం నౌకాయానం, భోగాపురం విమానాశ్రయం, పుష్కలంగా ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే పర్యాటక రంగం వంటి అన్నిరకాల హంగులు వైజాగ్ సొంతం కారణంగా వారి సంకల్పం సాధ్యమ వుతుందన్నారు. 2047 నాటికి స్వర్ణ ఆంధ్రప్రదేశ్‌లో వికసిత్ విశా ఖ లక్ష్యంతో కార్యాచరణకు 15 బిలియన్ డాలర్ల గూగుల్ పెట్టుబ డులు ఒక మంచి ప్రారంభమన్నారు. 2018 - 2019లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం 5వ స్థానంలో ఉంటే, గత ప్రభుత్వ రివర్స్ పాలనతో 14వ స్థానానికి చేరుకుంది. రాబోయే ఏడాదిలో మరలా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో ఏపీని అగ్రస్థానంలో నిలపడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లతో, కియా మోటార్స్ వంటి సంస్థలను గత ప్రజా ప్రతినిధుల బెదిరింపులతో, అమరావతిపైన కుట్రలతో దేశీయ, విదేశీయ పెట్టుబడి దారులు రాష్ట్రం వైపు చూడాలంటే బెంబేలెత్తారు. గత పాలనలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆకర్షణలో రాష్ట్రం అథమ స్థానంలో నిలిచిం దన్నారు. వైజాగ్‌లో జరగబోయే పారిశ్రామిక సదస్సులో గూగుల్, మిట్టల్ స్టీల్, హైడ్రో పవర్ వంటి ప్రాజెక్టుల పెట్టుబడుల ఆకర్షణ ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేసి చూపుతుందన్నారు. ప్రధాని మోదీ సహకారం, సీఎం చంద్రబాబు దార్శనికత, మరో వైపు పెట్టుబడుల ఆకర్షణ కోసం లోకేష్ చొరవ, సహాయ సహకారాలు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జోడీ స్వర్ణ ఆంధ్రప్రదేశ్‌ను వికసి త్ భారత్‌లో భాగస్వామ్యం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

# భారీ వర్షాలపై మంత్రుల సమీక్ష



- ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చూడాలని సూచనలు





అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది. రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. హెూంమంత్రి వంగలపూడి అనిత భారీ వర్షాలపై గురువారం సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా పిడుగు లతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమ త్తమైందని తెలిపారు.

లోతట్టు ప్రాంతాలు మునిగే అవకాశం ఉండటంతో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశిం చారు. పట్టణాల్లో డ్రైనేజీలను క్లియర్ చేసి వర్షపు నీరు సకాలంలో వెళ్లేలా చూడాలని, ఇరిగేషన్ అధికారులు కట్టల వెంబడి ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వచ్చే వారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున మొత్తం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిడుగులతో కూడిన వర్షా లు పడేటప్పుడు రైతులు పంట పొలాల్లో ఉండరాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**మంత్రి డోలా సమీక్ష**

ప్రకాశం జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి కలెక్టరేట్ నుంచి మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. స్థానిక పరిస్థితులు, సన్నద్ధతపై వివరాలు పరిశీలించి మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసు కోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అవాంఛనీయ పరిస్థితు లు జరగకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వర్ష ప్రభావిత మండలాల్లో పాఠశా లలకు సెలవులు ప్రకటించామని, వాగులు పొంగుతున్న ప్రాంతా ల్లో పోలీసు, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ఉదయం 9:30కు విపత్తుల సంస్థ సందేశం**

విపత్తుల నిర్వహణ సంస్థ గురువారం ఉదయం 9:30 గంటల కు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ విడుదల చేసిన సమాచారం ప్రకారం బలహీనపడిన తీవ్ర అల్పపీడనం ప్రస్తుతం ఉత్తర తమిళ నాడు, దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతాల్లో కొనసాగుతోంది. ఇది రాబోయే 24 గంటల్లో దక్షిణ అంతర్గత కర్ణాటక దిశగా కదులు తూ మరింత బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు వర్షాలు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడవచ్చు. తీరం వెంబడి గంటకు 30-50 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండకూడదని విప త్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ సూచించారు.

# టీడీపీలోకి రాయచోటి వైసీపీ నేతలు

- మంత్రి మండిపల్లి సమక్షంలో చేరికలు



రాయచోటి(చైతన్యరథం): పట్టణంలోనే మాసాపేట రెడ్డివారిపల్లె ఒకటో వార్డుకు చెందిన రాయచోటి వైసీపీ నాయకుడు పాలంపల్లె అయ్యావార్‌రెడ్డితో పాటు దాదాపు 20 కుటుంబాల కు చెందిన వారు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వారికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలతో పాటు నాయకులు కూడా ఆ పార్టీపై విశ్వాసం కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్‌రెడ్డి, రాయచోటి ఏఎంసీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ బాషా, బోనమల ఖాదరవల్లి, రవి, జంగంరెడ్డి, వెంకటరామిరెడ్డి, కృష్ణారెడ్డి, శివారెడ్డి, జిలాని, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్పీ వేడుకలు అభినందనీయం

- ట్రైనింగ్ సెంటర్ నిర్మాణం పరిశీలనలో ఉంది
- హెూంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ విశ్వజిత్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం (ఏపీఎస్ పీఎఫ్) ఆవిర్భావ దినోత్సవం గురువారం ఆచార్య నాగార్జున యూ నివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ జనరల్ త్రివిక్రమ వర్మ, ఐజీ బి.వి.రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెూంమంత్రి వంగలపూడి అనిత హాజరుకావాల్సి ఉండగా అనివార్య కారణాలతో రాలేకపో యారు. హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కుమార్ విశ్వజిత్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎపీఎస్‌పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జరుపు కోవడం ఎంతో సంతో షంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహిం చిన త్రివిక్రమ్ వర్మ, ఇతర అధికారులు, సిబ్బందిని ప్రశంసిం చారు. అలాగే ఎస్‌పీఎఫ్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణం, రిక్రూట్‌మెంట్ కోసం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. 25 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న 2000 బ్యాచ్ కానిస్టే బుళ్లను అప్‌గ్రేడ్ చేయుటకు ప్రభుత్వ పరిశీలనలో ఉందని హామీ ఇచ్చారు. త్రిక్రమ వర్మ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర విభజన తర్వాత ఎస్‌పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకో వటం ఇది మొదటిసారి అని తెలిపారు. సిబ్బందికి ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ హెూం సెక్రటరీ విజయకుమార్, ఆచార్య నాగా ర్జున యూనివర్సిటీ రియాక్టర్ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ శివరాం ప్రసాద్, కమాండెంట్ బాషా, అసిస్టెంట్ కమాండెంట్లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం పాపాత్ముడు జగనే!

- గిరిజన, స్త్రీశిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి ఫైర్
- కూటమి ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారంటూ ఆగ్రహం



సాలూరు (చైతన్య రథం): కల్తీ మద్యం పాపాత్ముడు జగనేనని గిరిజన, స్త్రీశిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఘాటుగా విమర్శించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రమంతటా కల్తీ మద్యం ఏరులై పారిందని, వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్టపై బురదచల్లేందుకు తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా నకిలీ మద్యం తయారీ ప్రణాళికలు రచిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ హయాంలో 'జె బ్రాండ్' కల్తీ మద్యానికి 30 వేలమంది ప్రాణాలు కోల్పోతే.. 30 లక్షల మంది అమాయకులు అనారోగ్యానికి గురయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జే బ్రాండ్ కల్తీ మద్యాన్ని అధిక ధరలకు విక్రయించి.. రూ.3,500 కోట్లు దోచుకున్నారని గుర్తు చేశారు. ఆ డబ్బుతో ఆఫ్రికా దేశాల్లోనూ సాగించిన కల్తీ మద్యం వ్యాపారం.. కామెరూన్ మంత్రి చేసిన ప్రకటనతో బహిర్గతమైందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కల్తీ మద్యం తయారీ, అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. జగన్ హయాంలో మూడు లక్షలకు పైగా బెల్ట్ షాపులు సాగితే.. కూటమి హయాంలో అన్నీ మూతబడ్డాయని.. బెల్ట్ షాపు నిర్వహిస్తే రూ.5 లక్షల జరిమానా విధిస్తున్నట్టు మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. కల్తీ మద్యానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం "సురక్షా యాప్" తెచ్చిన విషయాన్ని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు.

చైతన్యరథం

# ఏఐ క్యాపిటల్‌గా ఏపీ

- సమర్థవంతమైన నాయకత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి
- గూగుల్ రాకపై వైసీపీ వ్యాఖ్యలు సిగ్గుచేటు
- ఐదేళ్లూ ఏపీ బ్రాండ్‌ను వైసీపీ నాశనం చేసింది
- కూటమి రాకతో ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయి
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- గూగుల్ రాకపై విద్యార్థుల ధన్యవాదాలు



విశాఖపట్నం (చైతన్యరథం): సమర్థవంతమైన నాయకత్వంతో మాత్రమే విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ తాయని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటుపై తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, మంత్రి కొల్లు రవీంద్రను విద్యార్థులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గూగుల్ లాంటి అతిపెద్ద సంస్థ రాష్ట్రానికి రావడం అభివృద్ధికి అత్యంత కీలకం అన్నారు. పాతికేళ్ల క్రితం మైక్రోసాఫ్ట్ తెచ్చినప్పు డు, ఐటీ గురించి మాట్లాడినప్పుడు కంప్యూటర్లు కూడు పెడతా యా అన్నారు. కానీ నేడు లక్షలాది మంది తెలుగు వారు ప్రపంచ వ్యాప్తంగా ఐటీ రంగంలో కీలక పదవుల్లో ఉండటానికి నాటి ఐటీ విప్లవమే కారణం. హైదరాబాద్‌ను ఐటీ క్యాపిటల్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఉత్తరాంధ్రలో ఐటీ, రాయల సీమలో నిర్మాణం, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్‌తో రాష్ట్రాన్ని సమంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో కియా పరిశ్రమను ఏపీకి తీసుకొస్తే.. బెదిరింపులకు పాల్పడి అనుబంధ పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు జగన్‌రెడ్డి తరిమేశారు. ఇప్పుడు గూగుల్ సంస్థ గురించి కూడా వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం. గూగుల్ ఏపీకి రావడంతో తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రాలు మనపై గుర్రుగా ఉన్నాయని, అంత కష్టపడి ఒప్పందం చేసుకోవడాన్ని సమర్థించడం మాని విమర్శ లు చేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు.

### వైసీపీ కుతంత్రాలను ప్రజలు గమనించాలి

ప్రస్తుతం దేశం మొత్తంలో ఉన్న డేటా సుమారు ఒక గిగా వాట్ ఉంటుందని, కానీ విశాఖలో గూగుల్ రెండు గిగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. గతంలో పరిశ్ర మలు, పెట్టుబడుల గురించి అడిగితే కోడి, గుడ్డు అంటూ కథలు చెప్పినవారు కూడా గూగుల్ గురించి విమర్శలు చేయ డం హాస్యాస్పదం. గతంలో విజన్ 2020తో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాం. ఇప్పుడు విజన్ 2047తో రాష్ట్ర అభివృ ద్ధికి ప్రణాళికలు రచిస్తున్నాం. అమెరికా బయట రూ. 1.30 లక్షల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఇది మా బ్రాండ్.. చంద్రబాబు బ్రాండ్. ఎప్పుడూ కులం, మతం పేరుతో రాజకీయం చేయడం తప్ప రాష్ట్రం కోసం ఆలోచించని పాపాత్ములు వైసీపీ నేతలని ధ్వజమెత్తారు. రాష్ట్రం బాగుపడటం, పిల్లలకు ఉద్యో గాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ఇష్టం లేక వైసీపీ నేతలు దిక్కుమాలిన విమర్శలు చేస్తున్నారు. నెల్లూరులో బీపీసీఎల్ ఏర్పాటుపై కూడా వైసీపీ నేతల కుట్రలు హేయం. వైసీపీ నేతల కుళ్లు రాజకీయాలను ప్రజలంతా గమనించాలని సూచించారు.

## సీఎస్‌తో నీతి ఆయోగ్ సీఈవో భేటీ

- పూర్వోదయ పథకంపై సూచనలు
- గ్రోత్ కారిడార్ల ఏర్పాటుపై చర్చ



అమరావతి(చైతన్యరథం): పూర్వోదయ పథకం, విశాఖపట్నం గ్రోత్ హబ్‌పై గురువారం సచివాలయంలో నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రపదేశ్ ముందుందని, పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు. అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సీఎస్‌కు సూచించారు. అనంతరం విశాఖపట్నం, అమరావతి, తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు.

### నిధులు మంజూరు చేయండి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్‌చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులను వేగవంతంగా ముందుకు తీసుకువెళ్లడంతో పాటు అనేక నూతన ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోందని వివరించారు. కేంద్రం నుంచి వివిధ ప్రాజెక్టులు, పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతోందని, కేంద్రం నుంచి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ అదనపు సీఈవో పార్థసారథిరెడ్డి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళికల శాఖల ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్, విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్, ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్, ప్రణాళిక శాఖ జేఎస్ అనంత శంకర్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ జి.గణేశ్

## జగన్‌ను మించిన అబద్ధాల కోరు దేశంలో లేరు

- విశాఖకు సముద్రాన్ని తెచ్చాననీ అంటాడు
- కల్తీ మద్యంతో ప్రాణాలు తీసింది ఆయనే
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): జగన్‌ను మించిన అబద్ధాల కోరు దేశంలో లేరని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ధ్వజమె త్తారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇంత దిగజారి అబద్ధాలు మాట్లాడుతారా? అని మండిపడ్డారు. నకిలీ మద్యం కుంభకోణం లో వేళ్లన్నీ వైసీపీ వైపే చూపిస్తున్నాయి. నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్ధనరావు జోగి రమేష్ సన్నిహితుడు కాదా? అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల పాలనలో నకిలీ మద్యంతో పేదల ప్రాణా లు తీసింది జగన్ కాదా? విశాఖకు గూగూల్ డేటా సెంటర్ తెచ్చిందెవరరని గూగుల్‌ను అడిగినా చంద్రబాబు, లోకేష్ పేరు చెబుతుంది. గూగుల్ డేటా సెంటర్, జగన్‌కు ఏమి సంబంధం? వినేవాళ్లు ఉంటే విశాఖకు సముద్రం తెచ్చింది కూడా తానేనని జగన్ అంటారని ఎద్దేవా చేశారు. బోగాపురం ఎయిర్ పోర్ట్ తెచ్చింది తానేనని జగన్ చెప్పటం సిగ్గుచేటు. విశాఖకు 50 కి. మీ కూడా లేని బోగాపురంలో ఎయిర్‌పోర్టు ఎందుకు అని నాడు జగన్ మాట్లాడలేదా? అని ప్రశ్నించారు. హైటెక్ సిటీ ఎవరు కట్టారో దేశం మొత్తానికి తెలుసు. సొంత బాబాయిని చంపి నారా సుర రక్త చరిత్ర అంటూ ప్రచారం చేసిన చరిత్ర జగన్‌దని ధ్వజ మెత్తారు.

## వైసీపీ నేతల దాడి కేసు పక్కదారి

- న్యాయం చేయాలని బాధితుడి గోడు
- ప్రజావినతుల కార్యక్రమానికి సమస్యలు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురు వారం మాజీ ఎంపీ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభం పాటి రామ్మోహన్‌రావు అర్జీలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం లక్కవరం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ మండల అధ్యక్షుడు, వారి అనుచరులు తనపై దాడి చేసిన ఘటనపై క్రైమ్ నెంబరు. 160/2023 తాళ్లూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. అయితే ఆ కేసును పోలీసులు సరైన విధంగా దర్యాప్తు చేయకుండా తప్పుడు రీతిలో ఎఫ్ఐఆర్ కాపీని ఆన్‌లైన్ పోర్టల్‌లో పొందు పరచకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనై కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ కేసు వివరాలను పోలీస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పొందుపరచి న్యాయం చేయాలని కోరాడు.

తిరుపతి జిల్లా బాలాయపల్లె మండలం మెల్చూరు గ్రామా నికి చెందిన శివరాం టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో తన సమస్యపై వినతిపత్రం ఇచ్చారు. తమకు కాసరం సీతయ్య అనే వారితో ఇంటి స్థలం విషయంలో పాత కక్షలు ఉన్నాయి. అది మనసులో పెట్టుకుని సీతయ్య పెద్ద కుమారుడు వెంకట రాజేష్ ఫిబ్రవరి 11న వయ్యపూరు విజయమ్మ, ఆమె కుమారుడు సుధీర్, ఇతరులతో కారులో వచ్చి తమ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి దాడి చేశారు. తమపై ఇనుపరాడ్డుతో దాడి చేశాడు. అనంతరం సుధీర్, ఇతర మహిళలు కూడా చేతులు, కాళ్లతో కొట్టారు. తన భార్య అడ్డం రావడంతో ఆమె దుస్తులు చింపి అవమానకరంగా ప్రవర్తించారు. గతంలో కూడా సుధీర్ అనే వ్యక్తి తమను చంపుతామని బెదిరించి తన భార్య ఫొటోలు తీసి వేధింపులకు పాల్పడ్డాడు. దీనిపై బాలాయపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఆ కేసు నుంచి తప్పించుకునేందుకు తమపై తప్పుడు కేసులు బనాయించారు. వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.



కాకికాడ జిల్లా కోటనందూరు గ్రామానికి చెందిన వెంకట సత్యనారాయణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తన భూమి సంబంధిత వివాదంపై పిఠాపురం కోర్టు ద్వారా తీర్పు తనకు అనుకూలంగా వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటికీ ఆ ఆదేశాలను పూర్తిగా అమలు చేయలేదు. కోర్టు తీర్పు మేరకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసి భూమి రికార్డులు ఆన్‌లైన్‌లో ఎక్కించమని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి సూచనలు వచ్చినా సర్వే నెంబ ర్ మార్పు కారణంగా కొత్త ఎల్‌పీ నెంబర్ జారీ చేయడంలో ఆలస్యం జరుగుతోంది. వారిపై చర్యలు తీసుకుని భూ రికార్డులు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి న్యాయం చేయాలని కోరారు.

తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం పెరిమిడి గ్రామానికి చెందిన నాగరత్నమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..ప్రభుత్వం వారు తమ కుటుంబానికి 1999వ సంవత్సరంలో వ్యవసాయం చేసుకునేందుకు సర్వే నెం.518-7, 518-3, నల్లబోతుల వనమ్మ కు 518-4, నల్లబోతుల శేషమ్మకి 518-2లో, నల్లబోతుల రామ మూర్తికి 518-6, 518-1, నల్లబోతుల రఘుకు 518-8,518-5 అసైన్‌మెంట్ పట్టాలు మంజూరు చేశారు. తాము అప్పటి నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ప్రతి ఏడాది భూమి పన్ను చెల్లిస్తున్నాం. ఫ్రీ హోల్డ్ భూములకు అనుమతి ఇప్పించాలని కోరారు.

# 1 నుంచి డీఎల్‌డీవో కార్యాలయాలు ప్రారంభం



- ప్రజలకు పంచాయతీల సంస్కరణల ఫలాలు
- పల్లె పండగ 2.0పై పూర్తి ప్రణాళిక అందించాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపే తం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. నవంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా డివిజినల్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎల్‌డీవో) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షిం చారు. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నిధులు సమకూర్చడంలోనూ, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సాను కూల దృక్పథంతో ఉందని... ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు. నిధుల వినియోగం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

# జగన్ మాటలను ఆయన కుటుంబమే నమ్మదు

- గూగుల్ రాకలో తన ప్రమేయం ఉందని
- చెప్పుకోవడం 'హాస్యాస్పదం
- కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్
- జే బ్రాండ్స్‌తో వేల కోట్లు దోచేశారు
- పార్ట్ టైమ్ విజిటర్‌గా వస్తూ విషప్రచారం
- చేసిన ఆరోపణల్లో ఒక్క దానికీ ఆధారం లేదు
- రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



మంగళగిరి (చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి రెండు గంటల పాటు ప్రెస్‌మీట్ పెట్టి ఒక్క ఆధారం చూపకుండా రాష్ట్ర ప్రజల సమయాన్ని వృథా చేశారని, అందుకు జగన్ సిగ్గుపడాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ హితవుపలికారు. నిజం చెపితే తల వెయ్యి చెక్కలు అవుతుందని జగన్‌కు శాపం ఉన్నట్లు ఉందని అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి జీవితమంతా అబద్ధాలు చెప్పడంతోనే సాగిందని, వైసీపీ అబద్ధాల పునాదులపై పుట్టిన పార్టీ అని తీవ్రంగా విమర్శించారు. లండన్ నుంచి వచ్చి బెంగళూరులో విశ్రాంతి తీసుకుని, పార్ట్ టైం విజటర్‌లా తాడేపల్లికి వచ్చి, ఒక్క ఆధారం కూడా లేకుండా ఎవరో ఇచ్చిన స్క్రిప్టును రెండు గంటలు చదివారని ఎద్దేవా చేశారు. గూగుల్ తీసుకురావడంలో తమ ప్రమేయం ఉందని చెప్పుకోవడం 'హాస్యాస్పదమని.. ఈ మాటలు ఆయన కుటుంబసభ్యులు కూడా నమ్మరని విమర్శించారు. బాబాయ్ హత్య జరిగినప్పుడు మొదట గుండెపోటు అని చెప్పి, తర్వాత సీబీఐ విచారణ కోరి 2019లో అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదన్నారు. జగన్ అనుచరులే చేశారని సీబీఐ నిర్ధారిస్తే అధికారులను విచారణకు రానివ్వకుండా తరిమేశారని, ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా సొంత బాబా య్ కేసులో హంతకులను శిక్షించలేకపోయారని ఆరోపించారు. చంద్రబాబు ఇంట్లో 'ఫింక్ డైమండ్' ఉందని కోర్టులో అఫిడవిట్ వేసి తర్వాత అసలు లేదని వారి నాయకులే చెప్పి కోర్టు నుంచి విత్‌డ్రా చేసుకోవడం అబద్ధాల రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో కల్తీ మద్యం తయారు చేసి సొమ్ము చేసుకున్నారని, దీని కారణంగా దాదాపు 30 వేల మంది మరణించారని, 3 లక్షల మంది ఆసుపత్రి పాలయ్యారని నివేదికలు ఉన్నాయని ఆధారాలతో సహా చూపిస్తున్నామని తెలిపారు. కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి అని ఘాటుగా విమర్శించారు. బలహీన వర్గాలను వేధించడం జగన్ డీఎన్ఏలో ఉందని, గతంలో జరిగిన అనేక కేసుల్లో (సుధాకర్‌బాబు నుంచి సలామ్ వరకు) తప్పు చేసిన వారిని కాపాడారని ఆరోపించారు.

జగన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలపై కోపం ఉందని, పెట్టుబడులు, ఉద్యో గాలు రాకుండా రాష్ట్రంలో అనిశ్చితిని సృష్టించేందుకు అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు (యూఏఈ), నారా లోకేష్ (ఆస్ట్రేలియా) డబుల్ ధమాకాలా పర్యటనలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం, యువతకు ఉద్యోగాల కోసం పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కానీ జగన్‌రెడ్డి లండన్‌కు ఎందుకు వెళ్లాడో...ఎక్కడెక్కడ తిరిగాడో ఎవ్వరికీ తెలియదని, తన ఆస్తులు కాపాడుకోవడానికి వెళ్లడేమోననే అనుమానం కలుగుతుందని అన్నారు. సీబీఐకి తప్పుడు ఫోన్ నెంబర్ ఎందుకిచ్చారో జగనే చెప్పాలని అన్నారు.

నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని, తప్పు చేసిన జయచంద్రారెడ్డి, జనార్ధన్‌రావు ఎవరైనా శిక్షార్హులేనని అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఉన్న జే బ్రాండ్స్' (సెలబ్రేట్, గ్రీన్ ఛాయిస్, రాయలసీమ, ఛాంపియన్, ఓల్డ్ టైమర్) చెక్ చేయిం చగా వాటిలో 'వాల్‌కెనిన్' అనే ప్రమాదకర రసాయనం ఉన్నట్లు తేలిందని, దీని వల్లే గతంలో 30 వేల మరణాలు సంభవించా యని ఆరోపించారు.

క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే మద్యం ఎక్కడ తయారవుతుందో, డిస్టిలరీ వివరాలు వస్తాయని, ఈ విధానం ద్వారా నకిలీ మద్యాన్ని అరికడతామని వివరించారు. గంజాయి రహిత, డ్రగ్స్ రహిత, నకిలీ మద్యం లేని రాష్ట్రంగా చేయాలని పనిచేస్తున్నామని తెలిపారు. మోదీ ఆశీస్సులు, పవన్‌కళ్యాణ్ ఆలోచనలు, చంద్రబాబు కృషి, లోకేష్‌పర్యటనల ద్వారా పెట్టుబ డిదారులు వస్తున్నారని, విశాఖపట్నం ఐటీ హబ్‌గా, తిరుపతి ఎలక్ట్రానిక్ హబ్‌గా, బెంగళూరు/ఓర్వకల్లు ఏరోస్పేస్ జోన్‌గా అభివృద్ధి చేయాలనే తపనతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఆధారాలు లేకుండా బురదజల్లే ప్రయత్నాలు మానుకోవా లని, లేదంటే తప్పుడు ప్రచారం చేసే పత్రికలపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్రంలో అర్గనైజ్డ్‌గా ఎక్కడ జూదం జరుగుతున్నా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రేపల్లె, ఇంకెక్కడైనా, ఎవరు తప్పు చేసినా కూటమి ప్రభుత్వం వదలి పెట్టదని హెచ్చరించారు. రేపల్లెలో జూదంపై 2022లో తాను అప్పటి సీఎం జగన్‌కు లేఖ రాస్తే ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. రేపల్లె నియోజకవర్గ ప్రజలు తనను కుటుంబసభ్యుడిగా చూస్తారని, 'రేపల్లె డాన్' అనే మాటలు అవాస్తవమని అలాంటి పనులు తాను చేయనని పేర్కొన్నారు. తాను చంద్రబాబు శిష్యుడిగా రాష్ట్ర అభివృద్ధిలో భాగమవుతానని స్పష్టం చేశారు.

# మైనార్టీల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- టెన్త్ ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్
- నంద్యాలలో ఆవిష్కరించిన మంత్రి ఫరూక్




నంద్యాల (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మీడియంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో స్టడీ మెటీరియల్‌ను విడుదల చేశారు. సెంట ర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం ) ఏపీ శాఖ రూపొందించిన ఉర్దూ మీడియం పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ గురు వారం నంద్యాలలో ఆవిష్కరించారు. సీఈడీఎం సంచాలకుడు (ఎఫ్ఏసీ), రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ, ఎండీ యాకుబ్ బాషా అధ్యక్షతన స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పాస్ కావాలనే సంకల్పంతో నిష్ణాతులచే స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని తెలి పారు. మైనారిటీలకు ఉన్నత విద్యతో పాటు, యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ, టెట్, నీట్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు ప్రత్యే కంగా శిక్షణ ఇవ్వడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో కూడిన చర్యలను అమలు చేస్తున్నదని వివరించారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సీఈడీఎం కేంద్రాల ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉర్దూ విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు సీఈడీఎం ద్వారా పంపుతున్నట్లు, అందుకు తగిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంచాలకుడు యాకూబ్ బాషాను ఆదేశించారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ సహాయ సహకారాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యాకుబ్ బాషా మాట్లాడు తూ మైనార్టీ మంత్రి ఫరూక్ ప్రత్యేక చొరవతో పబ్లిక్ పరీక్షలకు ఆరు నెలల ముందుగానే ఉర్దూ స్టడీ మెటీరియల్‌ను రూపొందిం చడం జరిగిందని, నవంబర్ 5 లోపు రాష్ట్రంలో ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం నం ద్యాల అసెంబ్లీ పరిధిలో ఉర్దూ మీడియం టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఉర్దూ పాఠశాలల తనిఖీ అధికారి అస్మద్దీన్, పలువురు అధికా రులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు అప్రమత్తం

- సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి
- ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి
- ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశం



అమరావతి (చైతన్య రథం): గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలు కురుస్తున్న సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులుతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి.. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సమీక్షలో మంత్రి గొట్టిపాటి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తి సరఫరాకు అంతరాయం కలిగినా.. వెంటనే విద్యుత్ పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా విద్యుత్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. భారీ వర్షాలతో విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు.. ఇతర శాఖల సిబ్బందిని కూడా సమన్వయం చేసుకుని జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదేవిధంగా కొన్ని జిల్లాలలో అత్యంత వేగవంతమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడుతుండటంతో విద్యుత్ స్తంభాలు కూలే ప్రమాదాలను అంచనా వేసి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు, వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. సమీక్షలో విద్యుత్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### చేపలవేటకు వెళ్లి

# బంగ్లాదేశ్ నేవీకి చిక్కిన మత్స్యకారులు



- వారిని తీసుకువచ్చేందుకు చర్యలు వేగవంతం
- కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రుల సంప్రదింపులు
- ఆందోళన వద్దని బాధిత కుటుంబసభ్యులకు భరోసా

అమరావతి (చైతన్యరథం): సముద్రంలో చేపలవేటకు వెళ్లి బంగ్లాదేశ్ నేవీకి చిక్కిన విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులను దేశానికి తిరిగి తీసుకువచ్చే చర్యలను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదే శాంగ మంత్రిత్వశాఖతో నిరంతరం సమన్వయం చేస్తోంది. న్యూ ఢిల్లీలోని ఏపీ భవన్ ద్వారా అధికారిక చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ జాయింట్ సెక్రటరీ బి.శ్యామ్‌ను సంప్రదించి కేసు పురోగతిపై వివరాలు తెలుసుకుంది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం మత్స్య కారులపై బంగ్లాదేశ్‌లో చార్జీషీట్ దాఖలు కాగా ఢాకాలోని భారత హైకమిషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయ బృందం మత్స్యకారు లకు చట్టపరమైన సహాయాన్ని అందిస్తూ వారి విడుదలకు కృషి చేస్తోంది. వారికి అవసరమైన న్యాయ సహాయాన్ని అందించడంతో పాటు బంగ్లాదేశ్ రాయబార కార్యాలయాన్ని కూడా సంప్రదించి అవసరమైన సహకారాన్ని అందించాలని ప్రభుత్వం కోరింది. విజయనగరం జిల్లాలోని బాధిత మత్స్యకార కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సంప్రదిస్తూ వారికి అన్ని రకాల సహాయాన్ని అందించడానికి కృషి చేస్తోంది.

**కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రుల సంప్రదింపులు**

కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మత్స్యకారులను రప్పించేందుకు తమవంతు ప్రయ త్నాలు చేస్తున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి జయశంకర్‌తో మాట్లాడి మత్స్యకారులను త్వరగా రప్పించడానికి చర్యలు తీసు కోవాలని కోరారు. ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మత్స్యకారుల యోగక్షేమాలను తెలు సుకున్నారు. వారితో శాటిలైట్ ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో మాట్లాడారు. సీఎం ఆదేశాలతో ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ ద్వారా బంగ్లాదేశ్‌లోని భారత రాయబార కార్యాలయంతో ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రారం భించారు. బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మతో ఫోన్‌లో మాట్లాడారు. మత్స్యకారులు మోంగ్లా పోలీసుస్టేషన్‌లో ఉన్నట్లు గుర్తించిన భారత హై కమిషనర్ బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సంప్రదింపులు ప్రారంభించారు. బాధితుల కుటుంబసభ్యులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుం టుందని మంత్రి భరోసా ఇచ్చారు. త్వరలోనే మత్స్యకారులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువస్తామని తెలిపారు. కాగా విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్డీవో డి.కీర్తి విశాఖ వెళ్లి బాధిత మత్స్యకార కుటుంబా లను కలిసి ధైర్యం చెప్పారు. మత్స్యకారులను తిరిగి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. బాధిత కుటుంబాలను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి కలిసి ధైర్యం చెప్పారు.

### రూ.6 కోట్లతో

## వాడపల్లి క్షేత్రానికి ఏటిగట్టు రోడ్డు

**- నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్**

**- కొత్తపేట ఎమ్మెల్యే అభ్యర్ధనకు తక్షణ స్పందన**



మంగళగిరి (చైతన్యరథం): కోనసీమ తిరుమలగా పేరొందిన పవిత్ర పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి 216వ నంబర్ జాతీయ రహదారినుంచి గోదావరి గట్టు మీదుగా నేరుగా చేరుకునేందుకు వీలుగా నూతన రహదారి నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆమోదం తెలిపారు. రూ.6 కోట్లు పంచాయతీ రాజ్ నిధులు మంజూరు చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే వాడపల్లి క్షేత్రానికి రాకపోకలు సాగించే భక్తుల ప్రయాణ కష్టాలు తీరతాయి. గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.. డిప్యూటీ సీఎంను కలిసి వాడపల్లి ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు కోరారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతోందని, రావులపాలెం మీదుగా ఉన్న ప్రస్తుత రహదారి ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ రద్దీతో భక్తులు ఇబ్బందిపడుతున్నారని పవన్ దృష్టికి తీసుకొచ్చారు. 216 జాతీయ రహదారినుంచి ఏటిగట్టు మీదుగా ఏడు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తే.. సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. సానుకూలంగా స్పందించిన పవన్.. తక్షణం నిధులు మంజూరు చేశారు. రోడ్డుని అభివృద్ధి చేస్తే భక్తులు గోదావరి తీరాన ప్రయాణించడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## వండువ ఇనాం భూముల రైతుల్ని

**- అన్నదాత సుఖీభవ జాబితాలో చేర్చండి**

**- జాబితా సవరించి న్యాయం చేయాలి**

**- మన్యం కలెక్టర్‌కు డిప్యూటీ సీఎం దిశానిర్దేశం**

మంగళగిరి (చైతన్య రథం): ఇనాం భూములు, డీకేటీ పట్టాలున్న రైతులకూ అన్నదాతా సుఖీభవ వర్తింప చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి రైతుకీ సాయం అందాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం వండువ గ్రామ పరిధిలో ఇనాం భూములు సాగు చేసుకుంటున్న రైతులకు అన్నదాతా సుఖీభవ పథకం వర్తించేలా తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. వండువ గ్రామ పరిధిలో 653మంది రైతులు ఇనాం భూములు సాగు చేసుకుంటుండగా, వారికి అన్నదాతా సుఖీభవ సాయం అందలేదు. ఈ విషయాన్ని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ గురువారం సాయంత్రం పవన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంపై తక్షణం స్పందించిన పవన్ కళ్యాణ్.. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# జగన్ నోట గూగుల్‌పై అబద్దాల మూట

గూగుల్‌మీద ఎంత అలవోకగా అబద్ధాలు చెప్పావు జగన్! నిన్నటి పత్రికా సమావేశంలో ఒక్క నిజం కూడా మాట్లాడకుండా అన్నీ అబద్ధాలే మాట్లాడ్డం నీకే సాధ్యమైంది. 2020 నవంబర్‌లో అదానీ డేటా సెంటర్‌కు వైసీపేనే బీజం వేసిందా? మరి –2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు రూ.70వేల కోట్లతో అదానీ డేటా సెంటర్‌కు విశాఖలో శంకుస్థాపన చేసారు కదా. మీరు మళ్లీ పెళ్లి అన్నట్టు మళ్లీ శంకుస్థాపన చేస్తే మీదైపోతుందా? రూ.70,000 కోట్లతో తెదేపా డేటా సెంటర్‌తెస్తే, మీరు దాన్ని 21,844 కోట్లకి దిగజార్చి మళ్లీ శంకుస్థాపన చేసారు.

డేటాసెంటర్‌తో పెద్దగా ఉద్యోగాలు రావని నిన్నటి పత్రికా సమావేశంలో చెప్పారు. 2020లో మళ్లీ శంఖుస్థాపన చేసినపుడు 300 మెగావాట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తే 39 వేల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. మరిప్పుడేమో వెయ్యి మెగావాట్లతో ఏర్పాటు చేస్తోన్న డేటా సెంటర్‌తో పెద్దగా ఉద్యోగాలేమీ రావంటారా? 300 మెగావాట్స్‌కే 39 వేల ఉద్యోగాలు నేరుగా, 10 వేల ఉద్యోగాలు ఇతర అవసరాల కోసం వస్తాయని ఆరోజు చెప్పిన మీరు.. ఈరోజు ఉద్యోగాలు పెద్దగా రావని చెప్పడం హాస్యాస్పదమే కాదు, మిమ్మల్ని మీరు ఎగతాళి చేసుకొన్నట్టు!

డేటా సెంటర్‌తో పాటుగా ఐటీ పార్క్ రిక్రియేషన్, స్కిల్‌సెంటర్ పెట్టాలని ఆలోచన –25 వేలమందికి ఉద్యోగాలు కూడా ఇవ్వాలని ఒప్పందం చేశామన్నారు నిన్న పత్రికా సమావేశంలో. మరి ఒక్క కంపెనీ అయినా తేగలిగారా? కనీసం ఆయా కంపెనీలతో సంభాషణలు చేసారా? ఒక్క ఎంఓయు అయినా కుదుర్చుకొన్నారా? మేము ఇప్పటికే మూడు ప్రధాన కంపెనీలు – టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్‌లతో చేసుకొన్న ఒప్పందాలు, ఇచ్చిన భూములు, పెట్టబోతున్న యూనిట్ల వలన 40వేల ఉద్యోగాలు రానున్నాయి.

గూగుల్ డేటా సెంటర్‌ను అదానీ నిర్మిస్తే గూగుల్ దాన్ని క్లయింట్‌గా వాడుకొంటుందని ఇంకొక మాట చెప్పారు. మీకసలు కొత్త గూగుల్ ప్రాజెక్ట్ యొక్క ఎకో సిస్టమే అర్థం కాలేదు. అదానీ సోలార్ యూనిట్‌ను నిర్మిస్తే, ఎయిర్టెల్ ఇంటర్నెట్ సేవలని అందిస్తుంది. గూగుల్ నిధులు సమకూరుస్తే అదానీ, ఎయిర్టెల్ నిర్మాణ ఏర్పాట్లు చూస్తాయి. అంత మాత్రాన ఏఐ డేటా సెంటర్‌ని అదాని పెట్టినట్టా?

సింగపూర్‌నుంచి సబ్–సీ కేబుల్ తీసుకొచ్చేలా అప్పట్లో మీరు రెండో శంకుస్థాపనలో అనుకొన్నారు కాబట్టి దానికి కొనసాగింపుగానే గూగుల్ డేటా సెంటర్ వచ్చిందని, ఆ ఘనత మీదేనని చెప్పారు. అంటే పత్రికా సమావేశానికి ముందు కనీస హోంవర్క్ కూడా మీరు చేయలేదు. చూడండి జగనూ, అదానీ గ్రూప్ అప్పట్లో సింగపూర్ నుంచి సముద్ర గర్భంనుండి కేబుల్ తెస్తానని మాతో 2019లో చెప్పి ఒప్పందం కుదుర్చుకొంది. కానీ ఇప్పుడు వొస్తోంది సింగపూర్ నుంచి వచ్చే సముద్ర గర్భం కేబుల్ కాదు. గూగుల్ యొక్క బ్లూ రామెన్ కేబుల్ యూరప్‌లో మొదలై, ఇటలీ గ్రీస్, ఇజ్రాయెల్, జోర్డాన్, సౌదీ అరేబియా ద్వారా అరేబియా సముద్ర గర్భం ద్వారా ఇండియాలోని వైజాగ్‌కు వస్తుంది.

వైసీపీ వేసిన విత్తనమే, అదానీ ప్రాజెక్ట్ విస్తరణే ఈ గూగుల్ డేటా సెంటర్ అంటూ ఇంకొక పెద్ద స్టేట్మెంట్ ఇచ్చారు జగన్. టీడీపీ హయాములో అదానీ మొదటి శంఖుస్థాపన రూ.70 వేల కోట్లతో. వైసీపీ హయాములో నిధులు తగ్గించి కేవలం రూ.21 వేలకోట్లతో అదే డేటా సెంటర్ ప్రాజెక్ట్‌కు శంఖుస్థాపన చేసారు. ఈ రెండు వేర్వేరు ప్రాజెక్టులు. అప్పుడు అదానీ సొంతంగా డేటా సెంటర్ పెట్టేటట్టు ఒప్పందం. ఇప్పుడు గూగుల్ సొంతంగా పెడుతోంది డేటా సెంటర్‌ను. వైసీపీ స్థలం వేరే, ఇప్పుడు టీడీపీ ఇస్తున్న స్థలం వేరే. ఇప్పుడు అదానీ కేవలం సోలార్ ఇన్‌స్టలేషన్ వెండర్. ఇప్పుడు వస్తున్న గూగుల్ సెంటర్‌కు ఇంతకుముందు అనుకొన్న ప్రాజెక్టులకు సంబంధం లేనే లేదు. గూగుల్ వైసీపీమీద దావా వేస్తోంది జాగ్రత్త!

జగన్‌కు 20ఏళ్లప్పుడు హైటెక్ సిటీకి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి బీజం వేశారట. అప్పటి కాంగ్రెస్‌దే హైదరాబాద్ ఐటీ కీర్తి అంటూ ఇంకొక జోక్ పేల్చారు. అప్పట్లో అమీర్‌పేట్‌లో ఒక నామఫలకం కట్టారు. సెంట్రల్ గవర్నమెంట్ పాలసీ మేరకు అప్పటి ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డి, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లుంది. ఏమీ చేయలేదు. ఆ తర్వాత ఎప్పుడో రెండువేల సంవత్సరంలో హైటెక్ సిటీ మొదలైంది.

శంషాబాద్ ఎయిర్‌పోర్టుని వైఎస్సార్ నిర్మించారంటూ మరో జోక్ కూడా చెప్పారు జగన్. స్వర్గంలోవున్న వైఎస్సార్ కూడా నేను కాదురా ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేసిందని బాధపడతారేమో!

విశాఖ అభివృద్ధి కోసం భోగాపురం ఎయిర్‌పోర్ట్ తెచ్చారట జగన్! 2019 ఎన్నికలప్పుడు, దానికి ముందు, భోగాపురం వద్దనే వద్దు అంటూ మీరు మాట్లాడిన వీడియోలు ఇంటర్నెట్‌లో చాలావున్నాయి. కనీసం ప్రజలు నవ్వుకొంటారన్న సంశయం కూడా లేకుండా ఎలా మాట్లాడేస్తారు జగన్?

గూగుల్ డేటా సెంటర్‌ని తెస్తే కనీసం అభినందించకుండా, తాను చేయని పనులు కూడా చేసేసినట్టు చెప్పుకొంటూ ఒక శంకుస్థాపన చేసిన ప్రాజెక్ట్‌కే మళ్లీ ఇంకోసారి చేసి, ఇప్పుడొచ్చిన గూగుల్ కూడా తానే తెచ్చినట్టు మాట్లాడుతున్న జగన్‌ను చూస్తే, ఒకటే అనిపిస్తుంది. పని మీద శ్రద్ధ లేదు. పజల మీద గౌరవం లేదు. తాను ఏంచెప్పినా ప్రజలు నమ్మేస్తారన్న భ్రమలో ఇంకా బ్రతుకుతున్నారు.

**- నీలయపాలెం విజయ్‌కుమార్,**
**చైర్మన్, ఏపీ బయో డైవర్శిటీ బోర్డ్**
**అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ**



# కల్తీ మద్యం పాపాత్ముడు జగనే : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**●కూటమి ప్రభుత్వం ప్రతిష్టకు భంగం కలిగేలా కుట్రలు పన్నుతున్న వైసీపీ**

**●తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా కల్తీ మద్యం తయారీ ప్రణాళికలు**

**●వాస్తవాలు త్వరలో ప్రజల ముందుంచుతాం : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



పార్వతీపురం (చైతన్యరథం): కల్తీ మద్యం పాపాత్ముడు జగన్ అని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రంగా విమర్శించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అంతటా కల్తీ మద్యం ఏరులై పారిందని, వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా నకిలీ మద్యం తయారీ ప్రణాళికలు రచిస్తున్నారని తెలిపారు. జగన్ హయాంలో "జే బ్రాండ్" పేరుతో కల్తీ మద్యానికి ప్రభుత్వ ముద్ర వేసి విచ్చలవిడిగా విక్రయించారని పేర్కొన్నారు. ఆ కాలంలో 30 వేల మంది ప్రాణాలు కోల్పోగా, 30 లక్షల మంది అమాయకులు అనారోగ్యానికి గురయ్యారని ఆమె తెలిపారు. విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు బార్‌లో కల్తీ మద్యం తాగి మరణించిన సంఘటనను గుర్తుచేశారు. సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు పంపిణీ చేసిన కల్తీ మద్యం తాగి ఎన్నో ప్రాణాలు బలైనట్లు చెప్పారు.

**రూ.3,500 కోట్ల దోపిడి - ఆఫ్రికా వరకు విస్తరించిన వ్యాపారం**

జగన్ పాలనలో ప్రభుత్వ బ్రాండెడ్ మద్యం అమ్మకాలు నిలిపేసి, జే బ్రాండ్ పేరుతో కల్తీ మద్యాన్ని అధిక ధరలకు విక్రయించి రూ.3,500 కోట్లు దోచుకున్నారని మంత్రి అన్నారు. ఆ డబ్బుతో ఆఫ్రికా దేశాల్లో కూడా కల్తీ మద్యం వ్యాపారం ప్రారంభించారని, కామెరూన్ దేశ మంత్రి స్వయంగా వెల్లడించిన విషయమిదేనని గుర్తుచేశారు.

**కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం**

ప్రస్తుతం సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కల్తీ మద్యం తయారీ, అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. జగన్ హయాంలో మూడు లక్షలకు పైగా బెల్ట్ షాపులు ఉండగా, అవన్నీ మూయించామని చెప్పారు. బెల్ట్ షాపు నిర్వహిస్తే రూ.5 లక్షల జరిమానా విధిస్తున్నామని పేర్కొన్నారు. మొలకల చెరువు మద్యం తయారీ ఘటనపై ఐదుగురు ఐపీఎస్ అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేశామని, త్వరలోనే వాస్తవాలను ప్రజల ముందుంచుతామని మంత్రి వెల్లడించారు.

**సురక్షా యాప్ - ప్రజల ఆరోగ్యానికి కవచం**

కల్తీ మద్యం అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక "సురక్షా యాప్" రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, చిత్తూరులో నూతన మద్యం పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 13 రకాల ఈఎన్ఎ (Extra Neutral Alcohol) పరీక్షల ద్వారా మద్యం నాణ్యతను కచ్చితంగా నిర్ధారిస్తున్నామని పేర్కొన్నారు. దేశ, విదేశాలకు ప్రామాణిక బ్రాండ్ మద్యం అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. మా ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం ప్రాధాన్యం ు కల్తీ మద్యానికి రాష్ట్రంలో చోటుండదని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మామిడి గోవిందరావు

పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు గురువారం కొత్తూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ సర్వసాధారణ ప్రజల ఆశయాలను నెరవేర్చే ప్రజా సంక్షేమం కోసం పుట్టిన పార్టీ అని, పార్టీ పునరుద్ధరణలో స్థాయి నాయకులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్టీ కార్యకర్తలే పార్టీ బలం అని, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి కార్యక్రమాలను చాటిచెప్పే బాధ్యత అందరికీ ఉందని ఆయన పిలుపునిచ్చారు. "మన నాయకుడు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి దిశగా వేసిన అడుగులు ఇప్పుడు ఫలాలు ఇస్తున్నాయి. మనం ఆ దిశలో కృషి చేస్తూ పాతపట్నం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి. ప్రజల సమస్యలు మన సమస్యలుగా భావించి ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో



ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం పాపం వైసీపీదే : ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం (చైతన్యరథం): మాజీ సీఎం జగన్ అండ్ కో తాడేపల్లి ప్యాలెస్ నుంచే కల్తీ మద్యం ఫార్ములాను తయారు చేసుకున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పి.గణబాబు ఆరోపించారు. గురువారం గోపాలపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణం చేసి, ఇప్పుడు ఆ పాపాలను ప్రస్తుత ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. చిత్తూరు జిల్లాలో జరిగిన కల్తీ మద్యం ఘటన కూడా ఈ కుట్రలో భాగమేనన్నారు. సెప్టెంబర్ 24న ఆఫ్రికా వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్ధన్ రావును.. 23న జోగి రమేష్ ఇంటికి పిలిపించుకోవడం అనుకోకుండా జరిగింది కాదన్నారు. జోగి రమేష్, జనార్ధన్ రావు చిన్ననాటి స్నేహితులు, కల్తీ మద్యం వ్యాపారానికి వీళ్లిద్దరి ప్రణాళికే ఆధారం అని అన్నారు. కూటమి ప్రభుత్వం కల్తీ మద్యం వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ వ్యవహారంతో ఎవరికి సంబంధం ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. వైకాపా నేతలు చేస్తున్న అబద్ధపు ప్రచారానికి ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు.




# నరసాపురంలో భారీ వర్షం... చెరువులను తలపిస్తున్న లోతట్టు ప్రాంతాలు

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో పట్టణంలోని –హదారులన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపించాయి. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో డ్రెయిన్లు పొంగిపొర్లుతున్నాయి. పట్టణంలోని అంబేద్కర్ కూడలి, స్టీమర్ రోడ్డు, బస్టాండు రోడ్డులో భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# మద్యంపై మాట్లాడే నైతిక అర్హత జగన్‌రెడ్డికి ఎక్కడుంది

**●జే బ్రాండ్ మద్యంతో ప్రజల ప్రాణాలు తీయడం మరచిపోయారా**

**●రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



శ్రీకాకుళం (చైతన్యరథం): వైసీపీ హయాంలో మద్యం తయారీ, సరఫరా, విక్రయం.. ఇలా అన్నింటినీ తన గుప్పిట్లో పెట్టుకుని రూ.వేల కోట్ల నోట్ల కట్టలతో కడుపు నింపుకొన్న జగన్.. ఇప్పుడు కల్తీ మద్యం గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించడమేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శ్రీకాకళం జిల్లా కేంద్రంలో పర్యటనకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు.. రూ.3,600 కోట్ల మద్యం కుంభకోణంతో ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. 'అక్రమార్జన కోసం నాణ్యత లేని జే బ్రాండ్తో వేల మంది ప్రాణాలు తీసి వేలాది మంది ఆరోగ్యాన్ని దెబ్బతీసి, అనేక కుటుంబాలను ఆర్థికంగా చితికిపోయేలా చేసి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మీరు మద్యం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని తెలుగు దేశం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది మేమే. ఇదీ చట్టం పట్ల, ప్రజారోగ్యం పట్ల మాకున్న చిత్తశుద్దని అన్నారు. ఒకవైపు గంజాయి, మరోవైపు కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు. గత ఐదేళ్లు రాష్ట్రంలో లిక్కర్ మాఫియా నడిపి రూ.3600 కోట్లు అవినీతికి పాల్పడ్డ జగన్‌రెడ్డి గత ప్రభుత్వం మద్యం తయారీ కంపెనీలన్నటినీ జగన్ గుప్పట్లో జే బ్రాండ్ తయారు చేశారు. కల్తీ మద్యంలోని వాస్తవాలను బయటకు తీసేందుకు ప్రత్యేకసిట్ ఏర్పాటు చేశాం తద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. పారదర్శకంగా దర్యాప్తు చేసి ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు గత వైకాపా ప్రభుత్వంలో కల్తీ మద్యం తయారీ చేసిన వారిపై కనీస చర్యలు తీసుకోలేదు. ఇంకా వారికి ప్రమేషన్ ఇచ్చిన ఘనత జగన్ రెడ్డికి ప్రజా ఆరోగ్యమే మాకు ప్రధాన్యం, ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతీయాలని సొస్తే ఉపేక్షించేది లేదు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. కల్తీ మద్యం తాగి జంగారెడ్డి గూడేంలో 27మంది చనిపోయారు. జే బ్రాండ్ మద్యంతో ప్రజల ప్రాణాలు తీయడం మరచిపోయారా అని ప్రశ్నించారు. వైకాపా హయాంలో మత్యం తాగి 30 వేల మంది మరణించారని అన్నారు. జగన్‌పై ఉన్న సీబీఐ కేసులు గురించి ఎందుకు మాట్లాడంలేదు. 12 ఎళ్లుగా సీబీఐ కోర్టుకు కూడా వెళ్లని వ్యక్తి ఇప్పు మాట్లాడం సిగ్గు చేటని అన్నారు.

# బెల్ట్ షాప్‌లను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

**● హుకుంపేట మండల మద్యం దుకాణాన్ని పరిశీలించిన ఆర్టీసీ విజయనగరం రీజనల్ ఛైర్మన్ సియ్యారి దొన్నుదొర**





అరకు (చైతన్యరథం): హుకుంపేట మండల మద్యం దుకాణాన్ని అరకువేలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, ఆర్టీసీ విజయనగరం రీజినల్ ఛైర్మన్ సియ్యారి దొన్నుదొర పరిశీలించారు. అనంతరం సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ... జగన్ పాలనలో నకిలీ మద్యానికి అధికార ముద్ర వేసి ఏరులా పారించి సొంత బ్రాండ్లు తెచ్చి వాటిని ప్రమోట్ చేశారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఏపీలో లేకుండా చేసి బలవంతంగా డిస్టిలరిలు స్వాధీనం చేసుకొని అక్రమ నేరసామ్రాజ్యం సృష్టించి కల్తీ మద్యంలో నిందితులుగా ఉన్న వైసిపి ఎంపీ మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డినీ వైసీపీ నుంచి జగన్ రెడ్డి ఎందుకు సస్పెండ్ చేయలేదు. వీరు మాఫియాలో భాగస్వాములు కాబట్టే కదా గత ఐదేళ్లు కల్తి మద్యంతో దోసుకున్న డబ్బులతో ఆఫ్రికాలో సునీల్ రెడ్డి, చెవిరెడ్డి ద్వారంపూడి వైసీపీ నేతలు వ్యాపారాలు చేశారు. జగన్ పాలనలో 3 లక్షల బెల్టు షాపులు నడిచాయి. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక బెల్టు షాపులకు చెక్ పెట్టింది. బెల్టు షాప్ నడిపిన వారిపై జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకోవడానికి తీసుకుంటుంది. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు చిత్తూరులో నూతన పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి మద్యాన్ని పరీక్షించి కల్తిని నివారించేలా చర్యలు తీసుకుంటుందని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా ENAని 13 రకాల పరీక్షలు చేసి ఏ స్థాయిలో కూడా కల్తీకి ఆస్కారం లేకుండా డిస్టిలరీలు, డిపోలు మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మికతనికి నిర్వహించి శాంపిల్ తీసుకెళ్లి సేకరించి పరీక్షించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, అరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సూర్య కాంతం, జనసేన నియోజవర్గ నాయకులు సత్తిబాబు, స్థానిక ఎంపీటీసీ కొమ్మ రమ్మ, డైరెక్టర్ చిట్టిబాబు ఎంపీటీసీ బాలకృష్ణ, అరకు అసెంబ్లీ అధికార ప్రతినిధి శంకర్ నాయుడు మాదల సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ కోములు నాయుడు కోట్నపల్లి గ్రామకమిటి అధ్యక్షులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు : రఘురామ

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నానికి డేటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్ల లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డేటా సెంటర్ కారణంగా.. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు రావడం ఖాయమని ఉద్ఘాటించారు రఘురామ. గురువారం విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు..? అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామ. జగన్ హయాంలో నిర్ణయించిన డొనేషన్ సీట్ల సంఖ్య కంటే తక్కువగానే డొనేషన్ సీట్ల సంఖ్య ఉండే విధంగా మెడికల్ కాలేజీల పీపీపీ మోడ్‌ని కూటమి ప్రభుత్వం రూపొందించిందని నొక్కిచెప్పారు.

## కళాకారులను ప్రోత్సహించండి : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో కళలను అత్యంత ప్రోత్సాహం అందిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం కల్చరల్ నూతన కమిటీని గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ కళాకారులకు పుట్టినిల్లని తెలిపారు. కళలను ప్రోత్సహించడంలో సీఎం చంద్రబాబునాయుడు ముందుంటారని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కళాకారులకు తాము అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కల్చరల్ కమిటీ నూతన అధ్యక్షుడుగా డీ వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా కె సురేష్, జనరల్ సెక్రటరీలుగా బి బాల సుబ్రహ్మణ్య చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.విజయ కుమారి, డి పూర్ణచంద్ర శాస్త్రి, సెక్రటరీలుగా వై కిషోర్ శర్మ, సిహెచ్ మీనాకుమారి, అఫీషియల్ స్పోకెన్ పర్సన్‌గా డి మనోజ్ఞ, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వి మల్లికార్జున చారి నియమితులయ్యారు.

## స్వార్థ రాజకీయాల కోసం కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): స్వార్థ రాజకీయాల కోసం మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వం తెస్తున్న పీపీపీ విధానంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యాఖ్యానించారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ చేసిన తప్పుల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు పీపీపీ విధానంపై అబద్ధాలు చెప్తూ ఆందోళన చేస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో వైద్య కళాశాలను ఏర్పాటు చేయలేని వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు ఏదో ప్రజలకు మంచి చేస్తున్నట్టు పీపీపీ విధానంపై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు అబద్ధాలు చెప్తూ వారిని ప్రక్కదారి పట్టించేందుకు కోటి సంతకాల సేకరణ అనే నాటకానికి తెరలేపారన్నారు. పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో సీట్లు అదనంగా పెరుగుతాయని ఈ విధానం ద్వారా రాష్ట్ర విద్యార్థులకు మరింత అవకాశం లభిస్తుందన్నారు. జగన్ ప్రభుత్వంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్మాణాలకు రూపాయి కూడా ఖర్చు చేయాలని మొత్తం 1550 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వమే కేటాయించిందన్నారు. వైద్య కళాశాల నిర్మాణంపై వైసీపీ చేసిన నిర్లక్ష్యంతో 1700 సీట్లను విద్యార్థులు కోల్పోయారన్నారు. పీపీపీ విధానంలో త్వరగా నిర్మాణాలు పూర్తి కావడంతో విద్యార్థులకు మేలు జరుగుతుందని కర్ణాటకలో కూడా 12 మెడికల్ కాలేజీలు పిపిపి విధానంలోనే నిర్మాణం అవుతున్నాయన్నారు. చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీని కూడా స్థాపించలేదని జగన్ ముఠా చేస్తున్న ప్రచారం పచ్చి అబద్ధమన్నారు. 28 మెడికల్ కాలేజీలను స్థాపించిన ఘనత ఎన్టీఆర్ ,చంద్రబాబు లకే దక్కుతుందన్నారు. పాత విధానంలో కట్టిన 5 మెడికల్ కాలేజీల్లో ఇప్పటివరకు 500 సీట్లు రాగా అందులో ఫ్రీ సీట్లు 213 (42.5%) మాత్రమేనన్నారు. అదే పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలు కడితే 17 కాలేజీల్లో తక్కువలో తక్కువ 1700 సీట్లు వస్తాయని వాటిల్లో ఫ్రీ సీట్లు 850 (50%) ఉంటాయన్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ మోడల్‌లో కడితే ఫ్రీ సీట్లు పెరగడమే కాకుండా... పేదలకు కార్పొరేట్ వైద్యం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వైసిపి ప్రజల్లో మనుగడ కోసం అబద్ధాలను చెప్తూ కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## మౌలిక సదుపాయాలకు రూ.50లక్షలు సమకూరుస్తా

● విసి మునిరత్నం నాయుడు పదవీ స్వీకారంలో ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్వర్గీయ నందమూరి తారకరామారావు మానస పుత్రిక పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకు రావాల్సి ఉందని రాజమహేంద్రవరం గ్రామీణ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ స్వయంగా ఇక్కడకి వచ్చి, ఇక్కడి భూములు పరిశీలించి స్కెచ్ గీసి మరీ విశ్వవిద్యాలయానికి భూములు కేటాయించారని ఆయన గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ మొదటి ఉపాధ్యక్షునిగా నియమితులైన ఆచార్య డి. మునిరత్నం నాయుడు గురువారం బొమ్మూరు సాహిత్య పీఠంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మొత్తం 199ఎకరాల భూమిలో 45ఎకరాలను విశ్వవిద్యాలయానికి ఇచ్చారని అన్నారు. గతంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇక్కడికి రావాల్సింది విశాఖకు వెళ్లిపోవడంతో తెలుగు విశ్వవిద్యాలయం ఇక్కడ పెట్టి ప్రధాన కేంద్రం కూడా ఇక్కడే ఉంచాలని భావించినప్పటికీ హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రం పెట్టి, దీని సాహిత్య పీఠంగా ఉంచారని ఆయన వివరించారు. ఈ విశ్వవిద్యాలయాన్ని అనుకుని తెలుగు బాల మహిళా కేంద్రం, మహిళా పాలిటెక్నిక్, నిర్మిత కేంద్రం, వంటివన్నీ ఇక్కడే ఉన్నాయని అందుకే ఇదొక విజ్ఞాన కేంద్రమని, పచ్చని చెట్ల మధ్య వనంలో విద్యాకేంద్రంగా ఉందని గోరంట్ల పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 9,10షెడ్యూలు ప్రకారం ఆస్తుల పంపకాలు జరగక పోవడం, ప్రధాన కేంద్రం హైదరాబాద్ లో ఉండడంతో పాటు గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి నోచుకోలేదని, పైగా ఇక్కడి భూములు వేరేవాటికి కేటాయించాలని చూసారని, కొన్ని భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఎమ్మెల్యే గోరంట్ల విచారం వ్యక్తంచేసారు. ఒక కలెక్టర్ అయితే మధ్యలో స్మశానం పెట్టేశారని ఆయన వాపోయారు. అందుకే ముందుగా సరిహద్దులు తేల్చాలని ఆయన సూచించారు. ఆక్రమణలను తొలగింపునకు ప్రభుత్వం చేపడుతుందని ఆయన చెప్పారు. అలాగే మౌలిక సదుపాయాల కోసం రూ 50లక్షలు సమకూరుస్తామని ఎమ్మెల్యే గోరంట్ల ప్రకటించారు. సరిహద్దులు తేల్చి, చుట్టూ ప్రహరీ నిర్మించాల్సి ఉందన్నారు.

## కత్తులు చేతబట్టిన వారికి కంప్యూటర్ గురించి ఏం తెలుస్తుంది

●గూగుల్ డేటా సెంటర్ అంశంలో జగన్ వ్యాఖ్యలను ఖండించిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విశాఖపట్నం (చైతన్యరథం): గూగుల్ డేటా సెంటర్ అంశంలో జగన్ వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఆయన టీమ్ వద్ద సరైన డేటా లేదుగానీ, డేటా సెంటర్ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. కత్తులు చేతబట్టిన వారికి కంప్యూటర్ గురించి ఏం తెలుస్తుందని వ్యాఖ్యానించారు. విశాఖ టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖను రాజధాని చేస్తామని చెప్పి.. వైకాపా దోచుకుందని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలను విశాఖ రాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. గూగుల్ సంస్థ విశాఖకు రావడం వైకాపాకి ఇష్టం ఉందో లేదో స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే.. వైకాపాకు మనుగడ ఉండదన్న భయంతో వ్యాఖ్యలు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఒప్పందాలు కుదుర్చుకుంటోందని అన్నారు.

## జగన్ గుట్టును బయటపెట్టింది గూగులే : మన్నవ మోహనకృష్ణ

●6093 అని గూగుల్‌లో కొడితే ఆయన జైలు జీవితం మొత్తం బయటకొస్తోంది



గుంటూరు (చైతన్యరథం): "చెప్పిన అబద్ధాలు పదేపదే చెప్పడం... ఆ అబద్ధాలతో ప్రజల్ని నమ్మించి మోసం చేయడం వైసీపీ నాయకుడు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. గురువారం జగన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడిన తీరు దృశ్యం సినిమాను గుర్తుకు తెచ్చింది. నేను ఒక పిచ్చోడిని... మీరు కూడా నా పిచ్చి మాటలు నమ్మండి... జనాలను పిచ్చోళ్లని చేయండి. అనే విధంగా జగన్... ఆ పార్టీ నాయకులకు తర్ఫీదు ఇచ్చినట్లుగా ఉంది." అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడితో విశాఖలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంటే... దాన్ని జీర్ణించుకోలేని జగన్ అండ్ కో నిన్నటి వరకు దుష్ప్రచారం చేసి... ఇప్పుడు తమవల్లే డేటా సెంటర్ విశాఖకు వచ్చిందన్నట్లుగా బిల్డప్ ఇవ్వడం చూస్తుంటే ఇంతకంటే దిక్కుమాలినతనం మరొకటి ఉంటుందా? మోహన్ కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మోహనకృష్ణ మాట్లాడుతూ... 'చాదస్తపు మొగుడు చెబితే వినడు గిల్లితే ఏడుస్తాడు అనే విధంగా జగన్ వ్యవహారశైలి ఉందని, అప్పట్లో కీయా కార్ల కంపెనీ ఏపీకి తెచ్చింది తన తండ్రేనన్నారు... ఇప్పుడు గూగుల్ తానే తెచ్చానంటూ చెప్పుకుంటున్నారు. జగన్ చెప్పే అబద్ధాలకు అంతే లేకుండా పోతుంది. విశాఖలో వస్తుంది గూగుల్ డేటా సెంటర్ కాదు... ఆదానీ డేటా సెంటర్ అని, విశాఖలో పెట్టుబడి పెడుతుంది గూగుల్ కాదు.. ఆదానీ... ఆదానీ కూడా 2019లో చంద్రబాబునాయుడు తేలేదు, తామే 2021లో తెచ్చామని జగన్ చెప్పడం చూస్తుంటే ఆయనలోని పిచ్చి ముదిరి పాకాన పడిందనే విషయం అర్థమౌతుంది. జగన్‌ను ఉన్న పళంగా పిచ్చి ఆసుపత్రికి తరలించి మంచి వైద్యం చేయించాలి లేదంటే ఈ దేశానికి స్వతంత్రం కూడా తనవల్లే వచ్చిందనే విధంగా మాట్లాడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేసి... సొంత కంపెనీల ద్వారా మద్యం సరఫరా చేయించి ప్రజాధనాన్ని గుటుక్కున మింగిన వ్యక్తి గూగుల్ తెచ్చారా..? డేటా సెంటర్ అంటే దానికేం సీన్ లేదు.. అదో గొడౌన్ మాత్రమేనని సాక్షిలో రాయించిన జగన్... మళ్లీ దాన్ని తెచ్చిందీ తానేనని చెప్పుకోవడం సిగ్గుచేటు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్పా అందరూ స్వాగతిస్తున్నారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్‌రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోంది. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించింది. జగన్‌రెడ్డి అండ్ కో గుట్టురట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగుల్ చూపిస్తోంది. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోంది. అందుకనే గూగుల్ అంటేనే కడుపుమంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారు. ఐదేళ్ల తన పాలనలో కల్తీ మద్యం అమ్మి రూ.3,500 కోట్లు దోచుకున్న జగన్... ఆ అవినీతి బండారాన్ని కప్పిపెట్టేందుకు నకిలీ మద్యం కేసును కూటమి ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. కల్తీ మద్యం తయారీకి అద్యుడు జగన్, వైసీపీ నేతలే. సెప్టెంబర్ 24న ఆఫ్రికా వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్ధన్‌రావును.. 23న జోగి రమేష్ ఇంటికి పిలిపించుకోవడం అనుకోకుండా జరిగింది కాదు. జోగి రమేష్, జనార్ధన్‌రావు చిన్ననాటి స్నేహితులు, కల్తీ మద్యం వ్యాపారానికి వీళ్లిద్దరి ప్రణాళికే ఆధారం. రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరుతో ఆఫ్రికాలో కల్తీ మద్యం వ్యాపారం నిజం కాదా? కల్తీ మద్యం తయారీ కంపెనీని కామెరూన్ ప్రభుత్వ మంత్రి సీజ్ చేసిన విషయం నిజం కాదా? వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి.. జగన్ బినామీలు కాదా?.' అని మోహనకృష్ణ కోరారు.

# నకిలీ మద్యం దందా బంద్ అయితే జగన్ దుకాణం క్లోజ్

● గతాన్ని మర్చిపోయే వ్యాధితో బాధపడుతున్న జగన్ : చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఎద్దేవా



వినుకొండ (చైతన్యరథం): వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డికి ఆదాయం తెచ్చిపెట్టే నకిలీ మద్యం బట్టీలు మూసుకుపోతున్నాయనే భయం పట్టుకుందని, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎక్కడైనా నేరం జరిగి నిందితులను పట్టుకుంటే అభినందించాల్సింది పోయి వారిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం ఏరులైపారినా పట్టించుకోలేదు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై ఉక్కుపాదం మోపుతోంది. అందుకే జగన్ గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. అందుకే నేరస్తుల తరపున మాట్లాడుతున్నారు. నకిలీ మద్యం వ్యాపారులతో సంబంధాలు పెట్టుకున్న జోగి రమేష్ లాంటి వ్యక్తిని ఇంకా పార్టీలో ఉంచుకొని మీడియా ముందు చిలకపలుకులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఈ మేరకు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఒక ప్రతికా ప్రకటనను విడుదల చేశారు. తనకు సంబంధమే లేని గూగుల్ డేటా సెంటర్ తన శక్తియుక్తులతో వచ్చిందని సిగ్గులేకుండా చెప్పుకుంటున్న జగన్, నకిలీ మద్యం దందాను తెలివిగా తమపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డికి గతాన్ని మర్చిపోయే వ్యాధి ఏమైనా ఉండొచ్చేమో కానీ ప్రజలకు లేదని.. వారికి అన్నీ గుర్తుంటాయన్నారు. గతంలో నకిలీ మద్యంపై పోరాడిన తమపై కేసులు పెట్టిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిది. వందల మంది ప్రాణాలు పోతున్నాయని టీడీపీ గళమెత్తినా పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి దందా బయటపడుతుంది. తన పార్టీకి ఇంధనంగా ఉన్న నకిలీ మద్యం దందా ఎక్కడ ఆగిపోతుందో అన్న భయంతో జగన్ ఇవాళ బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. తాను చేసిన అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పీహెచ్డీ చేశారని పేర్కొన్నారు. గూగుల్ డేటా సెంటర్ తన శక్తియుక్తులతో వచ్చిందని జగన్ సిగ్గులేకుండా చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి డేటా సెంటర్ నువ్వు తెచ్చావా ? నువ్వు ఒప్పందం చేశావా? శంకుస్థాపన చేశావా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు చేసిన పనిని ఒక చేతకాని వాడిలాగా నేనే చేశానని జగన్ రెడ్డి ఎలా చెప్పుకోగలుగుతున్నారని ఎద్దేవా చేశారు.

# ఏపీ మద్యం కుంభకోణం.. కల్తీ మద్యం ఘటనల్లో కర్త..కర్మ..క్రియ..జగనే

● మండిపడ్డ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): "రాష్ట్రాన్ని ఆవహించిన మద్యం రాక్షసిని పెంచి పోషించింది జగన్.. వైసీపీయే. తన స్వార్థం కోసం ఐదేళ్లలో ఏపీని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్... విషపూరిత మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మించి వందలమందిని పొట్టనపెట్టుకున్న జగన్.. కూటమిప్రభుత్వం ప్రజాహితంతో, పారదర్శకంగా అమలుచేస్తున్న మద్యం విధానాన్ని విమర్శించడం హాస్యాస్పదం. పారదర్శక మద్యం పాలసీలో భాగంగానే కూటమిప్రభుత్వం కల్తీమద్యం గుర్తింపునకు ప్రత్యేక యాప్ తీసుకొచ్చింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ APTATS మరియు "ఎక్సైజ్ సురక్ష" అనే విశేష యాప్‌లను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే QRకోడ్‌ను యాప్ ద్వారా స్కాన్ చేస్తే తయారీ సంస్థ, తయారీ తేదీ, సంస్థ లైసెన్స్ వివరాలు సమాచారం కనిపిస్తుంది. దీనివల్ల నాణ్యమైన, కల్తీ మద్యం మధ్య తేడాలను తేలిగ్గా గుర్తించవచ్చు. మద్యం సరఫరాలో జరిగే అక్రమాలు.. బెల్టు షాపుల విక్రయాలు గుర్తించి కట్టడి చేయడానికి యాప్ దోహదపడుతుంది. ఈ యాప్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అనేకచర్యలు చేపట్టింది. ఎక్సైజ్ సిబ్బంది మద్యం దుకాణాల తనిఖీల్లో భాగంగా యాప్‌పై మద్యపానప్రియులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ విధంగా జగన్ తన పాలనలో ప్రజారోగ్యాన్ని రక్షించేలా మద్యం అమ్మకాలు నిబద్ధతగా ఎందుకు జరపలేదో సమాధానం చెప్పాలి. తమ హయాంలో క్యూ ఆర్ కోడ్‌లు స్కాన్ చేసే విధానం ప్రవేశపెట్టామని, నకిలీ మద్యం లేకుండా చే శామంటున్న జగన్ మాటలన్నీ పచ్చిబూటకాలే. డిస్టిలరీల్లోనే కల్తీమద్యం తయారుచేయించి హాలోగ్రామ్ స్టిక్కర్లు అంటించి, నేరుగా మద్యం దుకాణాలకు సరఫరా చేయించి. అధికధరకు అమ్మి, అమాయకుల్ని బలి తీసుకున్న పాపం జగన్ దే. సూట్ కేస్ కంపెనీలు.. క్విడ్ ప్రోకో విధానాలతో లక్షలకోట్లు దిగమింగిన ఆర్థిక నేరస్తుడికి, మద్యం సీసాలపై ముద్రించే కోడ్‌లు మార్చడం.... చాలా చిన్న విషయమని ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని విషపూరిత మద్యం.. గంజాయి.. డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిస్తే.. చంద్రబాబు తన అనుభవం. సమర్థత.. విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి.. ప్రజాసంక్షేమంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిపే కృషి చేస్తున్నారు. 2019-24 మధ్య వెలుగుచూసిన మద్యం కుంభకోణం, ఇటీవలి కల్తీమద్యం ఘటనల్లో కర్త..కర్మ..క్రియ సర్వం జగన్ మోహన్ రెడ్డే. ఈ నిజం ప్రజలు గ్రహించారు కాబట్టే... మద్యం అమ్మకాల సొమ్ముతో మళ్లీ అధికారంలోకి రావాలన్న జగన్ కలల్ని కల్లలు చేసి శాశ్వతంగా ప్యాలెస్‌లకు పరిమితం చేశారు. విషప్రచారం.. విమర్శలతో చంద్రబాబు ప్రభుత్వ పనితీరుని తప్పుపట్టాలనే జగన్ కుటిల యత్నాలు.. వైసీపీ నేతల పన్నాగాలను ప్రజలు తప్పక భీ కొడతారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# ఇంకా ఊహా లోకేంలోనే బతుకుతున్న జగన్మోహన్‌రెడ్డి!

●జగన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు : దేవినేని ఉమామహేశ్వరరావు




విజయవాడ (చైతన్యరథం): టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గురువారం గొల్లపూడి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, గత ఐదేళ్ల పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ రెడ్డి ఇప్పటికీ ఊహలోకంలోనే జీవిస్తున్నారని, ఆయన చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని దేవినేని ఉమా ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "ఓటమి నీలో తెచ్చిన మార్పు ఏమిటి జగన్ రెడ్డి? అంటూ ఆయన ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్‌లో రెండు గంటలు చెప్పే ప్రెస్ మీట్‌లను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఆయన అబద్ధాలు, అసత్యాలు, బురద జల్లే పనులతోనే ఎదురుదాడి చేస్తున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో జరిగిన అవకతవకలు నకిలీ మద్యం కుంభకోణం గురించి మాట్లాడుతూ, "తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో గత ఐదేళ్లలో నకిలీ మద్యం కుంభకోణంతో వేలాది కోట్లు కొల్లగొట్టి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ములకలపల్లి, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం ఘటనల్లో సిట్ విచారణలో వాస్తవాలు బయటకు వస్తుండటంతో జగన్ రెడ్డి తట్టుకోలేక కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని విమర్శించారు. "గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడిన వీడియో ఎందుకు చూపించలేకపోయావు?" అని జగన్‌ను ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దేశ-విదేశాల్లో తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తుండటం జగన్ ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. "భారతదేశంపై ఉన్న ప్రేమ, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితోనే విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది" అని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలకు ప్రతి రూపాయి ఖర్చుపై లెక్క చెప్పి తీరాలి

●మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో అధికారుల తీరును ఎండగట్టిన ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి నగర అభివృద్ధి పనులపై ఖర్చుల విషయంలో పారదర్శకత లేకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ లో ఎక్కడ ఎంత ఖర్చు జరుగుతుందో ఎవరికి తెలియదు. మొక్కల నాటడం కోసం 55 లక్షలు అన్నారు, ఇంకొక పనికి 80 లక్షలు అన్నారు, కానీ లెక్కలు స్పష్టంగా లేవు. డీసిల్టేషన్ పనుల బిల్లులు చెల్లించటం లేదు. కొన్ని పనులు పూర్తికాకపోయినా బిల్లులు క్లియర్ అవుతున్నాయి. నా నియోజకవర్గంలో 100 కోట్ల రూపాయల వర్కులు జరిగితే, ఇప్పటివరకు కేవలం రెండు కోట్ల రూపాయలకే బిల్లులు క్లియర్ అయ్యాయి. మిగతా నిధుల పరిస్థితి తెలియదు, అని ఎమ్మెల్యే గళ్లా మాధవి ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజా ప్రతినిధులుగా ఖర్చుల వివరాలు తెలుసుకునే హక్కు ఉందని స్పష్టం చేస్తూ, "మున్సిపల్ కార్పొరేషన్ ఖర్చు చేసే ప్రతి రూపాయికీ లెక్క ఉండాలి. పేపర్ల ద్వారానైనా, లేక పోర్టల్ రూపంలో అయినా నగరంలో ఎక్కడ ఎంత నిధులు ఖర్చవుతున్నాయో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మూడొందల మంది కాంట్రాక్టర్లు ఇప్పటికీ పోర్టల్‌లో నమోదు కాలేదు. కొందరికి ఆమోదం రాలేదు, ఇంకొందరికి బిల్లులు స్టేజీలోనే నిలిచిపోయాయన్నారు. ప్రజల డబ్బు ఎక్కడికి వెళ్తుందో, తెలియాలని, మనం ప్రజలకు జవాబుదారితనంగా, ఉండాలని తదుపరి కౌన్సిల్ సమావేశానికి ముందే ఆదాయం, ఖర్చు, వర్కుల వివరాలను పూర్తి పారదర్శకతతో సభ ముందుంచాలని గళ్లా మాధవి డిమాండ్ చేశారు.

# బ్రహ్మ లింగయ్య చెరువులో బోటింగ్ పాయింట్

● జోరువానలో ఎమ్మెల్యే యార్లగడ్డ పర్యటన



గన్నవరం (చైతన్యరథం): బ్రహ్మ లింగయ్య చెరువులో బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో గురువారం ఉదయం జోరు వానను సైతం లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.45 లక్షల ఖర్చుతో నిర్మించిన రెండు సిసి రోడ్లను యార్లగడ్డ ప్రారంభించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో తొలిసారిగా గొల్లపల్లి గ్రామంలో రూ.2.40 కోట్ల ఖర్చుతో చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి, రూ.24 లక్షల ఖర్చుతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి యార్లగడ్డ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ... బ్రహ్మ లింగయ్య చెరువును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా ఇక్కడ బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించగా, సానుకులంగా స్పందించిన ప్రభుత్వం ఫీజిబిలిటీ సర్వే జరుపుతున్నట్లు చెప్పారు. గన్నవరాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు గల అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. వివాదాల కతీతంగా ప్రజల ఆమోదంతో పలుచోట్ల రోడ్ల విస్తరణ చేపడుతున్నామని వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో కొండలు, గుట్టలు, చెరువుల్లో మట్టి దోచుకుంటూ గత 8 ఏళ్లుగా అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రశ్న లేదని హెచ్చరించారు. ప్రభుత్వభూములు ఆక్రమణలను సహించేది లేదని ఆక్రమణలను తొలగించి వాటిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కొలికపూడి




తిరువూరు (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ పరిధిలో గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అందించారు. నియోజకవర్గంలో 17వ విడతగా 19 మందికి రూ.7,78,969 అందించారు. ఇప్పటివరకు మొత్తం 606 మందికి సుమారు రూ.4,53,92,769 విలువైన చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేద ప్రజల విషయంలో రాజీ పడకుండా ఆర్థిక సహాయం అందిస్తున్న సీఎం చంద్రబాబుకు శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

## గిద్దలూరు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల అభినందన సభలో పాల్గొన్న ఆర్టీసీ ఎమ్‌డీ ద్వారకా తిరుమలరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. గిద్దలూరు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల అభినందన సభలో ద్వారకా తిరుమలరావు గిద్దలూరు శాసనసభ్యులుముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదటగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించి, డిపో ప్రాంగణంలో పూలమొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తోందని అన్నారు. గత వైసీపీ పాలకులు కేవలం తమ స్వార్థం కోసం ఆర్టీసీ విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికులను నయవంచన చేశారని విమర్శించారు. కార్మికుల ఖాతాల్లోని పీఎఫ్ ఖాతాల్లోని నగదును సైతం కాజేశారన్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నిత్యం కార్మికుల సంక్షేమం కోసమే శ్రమిస్తున్నారన్నారు. గిద్దలూరు ఆర్టీసీ డిపోను గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. ప్రస్తుతం గిద్దలూరు ఆర్టీసీ డిపోను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం



ఉందన్నారు. ప్రయాణికులకు విశ్రాంతి, గదులు, మరుగుదొడ్లు, ఆర్టీసీ కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎండీని కోరారు. తక్షణమే స్పందించిన ఎండీ ద్వారకా తిరుమల రావు గిద్దలూరు ఆర్టీసీ డిపో అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు గిద్దలూరు ప్రజల తరుపున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆర్టీసీ ఎండీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం సజావుగా సాగుతోందన్నారు. స్త్రీ శక్తి పథకం విజయంలో ఆర్టీసీ కార్మికులదే ప్రధాన పాత్ర అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల మందికి పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. అందులో మన జోన్‌లో 1964 మందికి పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేశామన్నారు. గిద్దలూరు ఆర్టీసీ ముందుకు నడవటంలో డ్రైవర్, కండక్టర్లతో పాటు డిపోలోని గ్యారేజ్ కార్మికులు చాలా ప్రతిభ కలిగిన వారని, బస్సులు ఎటువంటి సమస్యలు లేకుండా సజావుగా నడవాలంటే గ్యారేజ్ కార్మికుల కృషి వల్లే సాధ్యమయిందని అన్నారు. కార్మికుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, మౌలిక వసతుల కల్పన దిశగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందచేశారు. ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులకు రైన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలో నెల్లూరు జోన్ ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి, నెల్లూరు జోన్ ఈడీ రాజేంద్ర ప్రసాద్, ఆర్టీసీ ఈడీఓ అప్పలరాజు, ఈడీఈ చెంగల్ రెడ్డి, జనసేన ఇన్చార్జ బెల్లంకొండ సాయిబాబు, ఆర్టీసీ ఇన్చార్జ్ డీఎం మౌనిక, గిద్దలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, ఆర్టీసీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# జగన్ జమానాలోనే కల్తీ మద్యానికి రూపకల్పన

## ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తీవ్ర విమర్శలు



వెంకటగిరి, (చైతన్యరథం): తాడేపల్లి ప్యాలెస్ నుంచే కల్తీ మద్యం కుట్రలు పుట్టుకొస్తున్నాయని టీడీపీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సంచలన ఆరోపించారు. గురువారం మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని లిక్కర్ మాఫియా రాజ్యంగా మార్చి, రూ. 3,500 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఈ లిక్కర్ దోపిడీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే జగన్ కుట్రల పన్నాగాలు పన్నుతున్నారని మండిపడ్డారు. చిత్తూరు జిల్లా ములకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల వెనుక కూడా తాడేపల్లి ప్యాలెస్ కుట్రలే ఉన్నాయని రామకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశ్యంతోనే ఈ కల్తీ మద్యం ఫార్ములా తాడేపల్లి ఫ్యాక్టరీలో తయారైందని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్‌లో ఆఫ్రికా వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్దన్‌రావు, 23వ తేదీన జోగి రమేష్‌ను కలిసి ప్రణాళికలు రచించారని తెలిపారు. ఈ ఇద్దరూ సన్నిహిత మిత్రులని, వీళ్లిద్దరూ కలసి కల్తీ మద్యం వ్యవహారానికి రూపురేఖలు సిద్ధం చేశారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం కంపెనీలన్నీ జగన్ గుప్పెట్లోకి వెళ్లిపోయాయని, 'జే బ్రాండ్స్' అనే పేరుతోనే మద్యం విక్రయాలు జరిగాయని ఆరోపించారు. దీని ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది అమాయకులు చనిపోయారన్నారు. మరో 30 లక్షల మంది కల్తీ మద్యం వల్ల అనారోగ్యానికి గురయ్యారని మండిపడ్డారు. ప్రజల డబ్బులు దోచుకుని, ఆరోగ్యాన్ని పాడు చేసిన వ్యక్తి ఇప్పుడు నీతిమాలిన ఆరోపణలు చేయడం దౌర్భాగ్యమని వ్యాఖ్యానించారు. "జగన్ రెడ్డి అవినీతి, కల్తీ రాజ్యం సృష్టించాడు. ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లోనే ఫార్ములాలు తయారు చేసి కూటమిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడు" అని విర్శించారు. తనకు భూ ఆక్రమణలతో సంబంధం ఉందని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, చేనేత రాష్ట్ర డైరెక్టర్, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, బాలాయపల్లి రూరల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతులకు బాసటగా టీడీపీ

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి హామీ



మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను గురువారం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదట మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామంలో స్థానిక నివాసాల మధ్య నిలిచి ఉన్న నీటిని రెవిన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. గ్రామంలో వర్షపు నీరు నిలవకుండా ఏం చేయాలో అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మార్కాపురం చెరువుకు గుండ్లకమ్మ ద్వారా వచ్చే సప్లై ఛానల్ నుండి వర్షపు నీరు వస్తుండడంతో దానిని పరిశీలించారు. తక్షణమే నీరు లీక్ కాకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మార్కాపురం మండలంలోని చింతకుంట గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల ఈ ప్రాంతంలో దాదాపు 8 ఎకరాల పత్తి పంట అధికంగా దెబ్బతిన్నని అధికారులు కొంత అధికంగా నష్టం వాటిల్లిందని అంచనా వేశారని, ఈ ప్రాంతంలో మిరప, కంది పంటలకు కూడా కొంత నష్టం వాటిల్లిందని త్వరలోనే రాష్ట్ర వ్యవసాయ శాఖమాత్యులు అచ్చం నాయుడును కలిసి పంట నష్టం గురించి వివరిస్తానన్నారు. నష్టం వాటిల్లిన రైతులకు త్వరలోనే న్యాయం చేస్తామని అన్నారు.

# కందుకూరు ప్రజలకు కష్టం కలుగనివ్వను

## కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడి

కందుకూరు, (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తాను 16 నెలలుగా నిరంతరాయంగా పనిచేస్తున్నానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.. కుల రాజకీయాలు, అభివృద్ధిని అడ్డుకోవడం పట్ల నిరాశ వ్యక్తం చేశారు. ప్రతి చిన్న అంశానికి కులాలను ఆపాదించడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశ నిర్వహించారు..సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఆశీర్వదించిన 2,40,000 ఓటర్ల మనోభీష్టం మేరకు ప్రజల సంక్షేమం కోసం వ్యాపారాలను పక్కన పెట్టి, నెలలో 25 రోజులు అందుబాటులో ఉంటున్నానని. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సంక్షేమం కోసం నిరంతరాయంగా ఆలోచిస్తున్నానని, సోషల్ మీడియాలో అవాస్తవ ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రాళ్లపాడు ప్రాజెక్టుకు సరిపడా నీరు రాక ఇబ్బంది ఎదురయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం సాధించామని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పనులను కేవలం 16



నెలల్లో పూర్తిచేశామని ఆయన వెల్లడించారు.కందుకూరు నియోజకవర్గంలో రైతులు ఎన్నో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న 1800 ఎకరాల గర్భ కంద్రిక భూములను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించామని, కందుకూరు పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించి, 70,000 టన్నుల చెత్తను తొలగించామని ఎమ్మెల్యే తెలిపారు.ఎంఐజీ 22(ఏ) మరియు 90వ దశకం లో ఏర్పడిన ఎన్జీఓ కాలనీ లేఅవుట్ సమస్యలను ఎన్నో సార్లు అధికారులతో మాట్లాడి, ఆఫీసులకు వెళ్ళి, సమస్యలను పూర్తిగా పరిష్కరించామని వివరించారు.నియోజకవర్గంలోని గ్రామాలకు మధ్య కొత్త లింక్ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేసిన ఘనత తమ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు.గుడ్లూరు మండలం దారకానిపాడు ఘటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏర్పాటుచేసిన కమిటీ సంఘటన పూర్వపరాలను పరిశీలించి, బాధిత కుటుంబానికి 10 ఎకరాల భూభాగం, 20 లక్షల నగదు, గాయపడిన వారికి 3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు భరిస్తూ న్యాయం చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా కందుకూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లాలో కలపడంతో కందుకూరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శిస్తూ, అతి త్వరలో కందుకూరు నియోజకవర్గం తిరిగి ప్రకాశం జిల్లాలో కలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.చిన్న వయసులో ఆయనను ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, 24 గంటలు ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తానని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

# జీడిపల్లి రిజర్వాయర్ నీరు విడుదల

## రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



అనంతపురం, (చైతన్యరథం): బెలుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి నీరందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం శీర్పి చెరువు బెలుగుప్ప చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9,10 ద్వారా చెరువులకు నీరు వెళ్లే కాలువను శీర్పి గ్రామం వద్ద అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9,10 ద్వారా బెలుగుప్ప, శీర్పి చెరువులకు నీరందించాలని, తమ ప్రభుత్వం అన్ని చెరువులకు నీరందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ గుంతకల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసనాయక్, డీఈ వెంకటరమణ, ఏఈఈ ఏ.సుదర్శన్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తనకల్లు మండలం సీజీ ప్రాజెక్ట్ నిండడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పాల్గొన్న తనకల్లు మండలం నాయకులు, కార్యకర్తలు

# వైసీపీ నాయకులే కల్తీ దొంగలు

## రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్



రాజంపేట, (చైతన్యరథం): లిక్కర్ మాఫియా కేసులలో ఇరుకున్న వైసీపీ నేతలు తప్పించులేక ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారని రాజంపేట టీడీడీ ఇన్చార్జి చమర్తి ధ్వజమెత్తారు. మిథున్‌రెడ్డి బెయిల్‌పై వచ్చిన వెంటనే గగ్గోలు పెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. వైసీపీ డైరెక్షన్‌లోనే ములకల చెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం నిందితుడు జనార్ధన్ రావు ఆఫ్రికా వెళ్ళే ముందు జోగి రమేష్ ను ఎందుకు కలిశారని ప్రశ్నించారు. జగన్, జోగి రమేష్ కుట్రల్లో భాగంగానే జనార్ధన్ రావు పని చేశారన్నారు. వైసీపీ హయాంలో 30 వేల మంది కల్తీ మద్యానికి బలయ్యారన్నారు. అటు జగన్ రెడ్డి, ఇటు పెద్దిరెడ్డి కుటుంబాలే నకిలీ మద్యానికి కేంద్రబిందువులన్నారు. ఆఫ్రికా కల్తీ మద్యం ఆంధ్రాలో ప్రవేశ పెట్టిన ఘనత జగన్‌దేనన్నారు. వైఎస్ అనిల్ రెడ్డి, వైఎస్ సునీల్ రెడ్డి జగన్ బినామీలన్నారు. నకిలీ మద్యం వ్యాపారులు, తప్పు చేస్తే ఎంతటి వారు అయినా చర్యలు తీసుకునే దమ్ము కూటమి ప్రభుత్వానికే ఉందన్నారు. వైసీపీ హయాంలో కల్తీ మద్యంలో ఒక్కరి పై అయినా చర్యలు తీసుకున్నారా అని నిలదీశారు. వాస్తవాలను బయటికి తీసేందుకు సిట్ వేశామని వెల్లడించారు. కల్తీ మద్యం గుర్తించేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అందుబాటులోకి తెచ్చామన్నారు. జగన్ కల్తీ మద్యం, కల్తీ నాయకులు, కల్తీ ఆరోపణలతో రాబోయే ఎన్నికలలో కనపడకుండా పోతారన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, రాజంపేట టీడీపీ మండల అధ్యక్షులు మేడికొండు రవి కుమార్ నాయుడు, దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, గీతాంజలి విద్యాసంస్థల రమణ, లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, దొంతం శివ, సుబ్బరాజు, కళాధర్, పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించిన ఎక్సైజ్ సురక్ష యాప్ స్కానర్ కోడ్ ను ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి అనంతపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, సీఐ సత్యనారాయణ ఆవిష్కరించారు. ఎస్సైలు జాకీర్ హుస్సేన్, జయ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పదండి.. పొలం బాట పట్టండి

## టీడీపీ దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు



దర్శి, (చైతన్యరథం): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు రైతుల్లో అవగాహన కలిగించే విధంగా పొలం బాట పట్టాలని డాక్టర్ లక్ష్మీ సూచించారు. అత్యవసరంగా గురువారం తన నివాసంలో వ్యవసాయ అధికారులతో దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. వాగులు, వంకలు పొంగిపొర్లె ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాల వల్ల పంటలు నష్టపోకుండా ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందించాలని కోరారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వ్యవసాయ అధికారులు కూడా అప్రమత్తరతో పొలం బాట వెళ్లి రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. అవసరమైతే తాను కూడా పొలంబాట నడుస్తానని ఆమె వివరించారు. మిర్చి, పొగాకు అపరాల పంటలు నష్టపోకుండా వ్యవసాయ అధికారులు రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తతో తగిన సూచనలు చేయాలని కోరారు. ముఖ్యంగా పంట నష్టాలపై అంచనాలు కూడా రూపొందించి కలెక్టర్‌కు నివేదించాలని ఆమె సూచించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరారు.

# కల్తీమద్యం అమ్మితే కఠినచర్యలు

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హెచ్చరిక




కళ్యాణదుర్గం, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక మద్యం పాలసి తీసుకువచ్చి నాణ్యమైన మద్యాన్ని అమల్లోకి తీచ్చిందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోనూ ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. మద్యాన్ని కొనుగోలు చేసే ప్రతి ఒక్కరు బాటిల్ పైన ఉన్న కోడ్‌ను స్కాన్ చేసి నకిలీ మద్యమా కాదా అన్న విషయం తెలుసుకోవచ్చని అందుకు విధిగా ప్రతి ఒక్కరు గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. గురువారం ప్రజావేదికలో అబ్కారీ అధికారులతో కలసి ఏపీ ఎక్సయిస్ సురక్ష యాప్‌పై ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అవగాహన కల్పించారు.. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గత ప్రభుత్వం జే బ్రాండ్ మద్యం పాలసీతో ఇష్టానుసారంగా నాశిరకం మద్యం అమ్మకాలు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే కాకుండా ఎక్కడా డిజిటల్ పేమెంట్ చేయకుండా కేవలం క్యాష్ రూపంలో మాత్రమే అమ్మకాలు చేసి ఆ సొమ్మంతా వారి జేబుల్లోకి వేసుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యం సరఫరా చేస్తోందని, ప్రతి ఒక్కరు ఏపీ ఎక్సయిస్ సురక్ష యాప్ ద్వారా మద్యం ఎక్కడ తయారైంది, ఎప్పుడు తయారు చేశారు, ఏ కంపెనీకి చెందినది ఎంత ధర ఇలా అన్ని వివరాలు ఉంటాయని అందువల్ల ప్రతి ఒక్కరు యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉపయోగించుకోవాలన్నారు. ములకలచెరువులో బయటపడ్డ నకిలీ మద్యం తాయరీలో జనార్ధన్ రావు, జోగిరమేష్, జయచంద్రా రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడులు గత వైసీపీ ప్రభుత్వం నుంచే నకిలీ మద్యం తయారు చేసి వాటి ద్వారా సొమ్ము చేసుకున్నారన్నారు. తమ ప్రభుత్వం ఎక్కడా నకిలీ మద్యం తయారు కాకుండా, అలాంటి మద్యం అమ్మకాలు ఎక్కడా జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుని, ఒక యాప్ కూడా అందుబాటులోకి తెచ్చింది.. బాటిల్ మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే అన్ని వివరాలు తెలిసేలా ఏర్పాట్లు చేసిందన్నారు. అలాగే బీటీపీ కాలువ పనులు కూడా వేగంగా చెపడుతున్నాం.. అన్ని చెరువులకు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి చెరువులకు నీళ్లు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్‌ల సారథ్యంలో అభివృద్ధిలో రాష్ట్రం పరుగులు పెడుతోందన్నారు. జే బ్రాండ్స్ తో గత ప్రభుత్వం నకిలీ మధ్యాన్ని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిందన్నారు. నకిలీ మద్యం తయారీలో సూత్రదారి జయచంద్రా రెడ్డిని టీడీపీ బహిష్కరించిందని గుర్తుచేశారు. అదే జగన్ మిథున్ రెడ్డి, చెవిరెడ్డిని కనీసం సస్పెండ్ కూడా చేయలేదన్నారు. నగదు రూపంలో మాత్రమే అమ్మకాలు చేసి ఆ సొమ్మంత దోచుకున్నారన్నారు. నకిలీ మద్యం తయారీలో ఎలాంటి వారు ఉన్నా తమ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.



## స్నేహం అత్యాచారానికి లైసెన్స్ కాదు

### ముందస్తు బెయిలడిగిన నిందితుడిపై ఢిల్లీ కోర్టు ఆగ్రహం

పోక్సో కేసు విచారణలో భాగంగా ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. స్నేహం అంటే అత్యాచారం చేయడానికి లైసెన్స్ కాదని పేర్కొంది. తామిద్దరం స్నేహితులమని పేర్కొంటూ నిందితుడు ముందస్తు బెయిల్ కోరిన నేపథ్యంలో కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. మైనర్ అయిన బాధితురాలు చేసిన ఫిర్యాదు ప్రకారం.. కొన్నేళ్లుగా నిందితుడితో ఆమెకు పరిచయం ఉంది. ఆమెను అతడు తన స్నేహితుడి ఇంట్లో బంధించి, కొట్టి, లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. అయితే తామిద్దరం ఇష్టపూర్వకంగా ఆ బంధాన్ని కొనసాగించామని, ఎఫ్ఐఆర్ నమోదులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని నిందితుడు కోర్టును ఆశ్రయించాడు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఈ ముందస్తు బెయిల్ పిటిషన్ను తిరస్కరించారు. గతంలోనూ నాలుగుసార్లు ఈ అభ్యర్థనను కోర్టు తిరస్కరించినప్పటికీ.. అతడు విచారణలో భాగం కాకపోవడాన్ని ప్రశ్నించారు. "బాధితురాలు, నిందితుడు స్నేహితులే అయినప్పటికీ, బాధితురాలిపై పదేపదే అత్యాచారం చేయడానికి, స్నేహితుడి ఇంట్లో బంధించేందుకు, కనికరం లేకుండా కొట్టేందుకు స్నేహం ఎలాంటి లైసెన్స్ ఇవ్వదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఎఫ్ఐఆర్ నమోదు అలస్యమైందంటూ నిందితుడు చేసిన వ్యాఖ్యను తోసిపుచ్చింది. "భయం, తన మనసుకు తగిలిన గాయం కారణంగా ఈ ఘటన గురించి తల్లిదండ్రులకు చెప్పడానికి బాధితురాలు సంకోచించడం సహజమే" అని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణల తీవ్రత దృష్ట్యా బెయిల్ అభ్యర్థనను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది.

## నా కొడుకు మానసిక రోగి

### పంజాబ్ మాజీ డీజీపీ ముస్తాఫా వెల్లడి

కుమారుడు అఖిల్ అఖ్తర్ మృతి కేసులో తమ కుటుంబంపై వచ్చిన ఆరోపణలన్నీ అబద్ధమని పంజాబ్ మాజీ డీజీపీ మహమ్మద్ ముస్తఫా ఖండించారు. ఉత్తరప్రదేశ్లోని సహారన్పూర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు గత 18 ఏళ్లుగా మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడని, మత్తు పదార్థాలకు అలవాటు పడ్డాడని తెలిపారు. సిట్ విచారణలో నిజానిజాలు తెలుస్తాయన్నారు. హరియాణాలోని పంచకులలో గల తన ఇంట్లో అక్టోబరు 16న అఖిల్ (33) మృతిచెందిన విషయం తెలిసిందే, మరణానికి ముందు సామాజిక మాధ్యమాల్లో ఆయన చేసిన పోస్టుల ఆధారంగా కుటుంబసభ్యులపై పోలీసులు ఎస్ఐఆర్ నమోదు చేశారు. 1985 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ముస్తఫాతోపాటు ఆయన భార్య, పంజాబ్ మాజీ మంత్రి రజియా సుల్తానాల పేర్లు. అఖిల్ భార్య, సోదరి పేర్లను సైతం కేసులో చేర్చారు.

## రాజకీయ చరమాంకంలో కర్ణాటక సీఎం

### వెల్లడించిన సిద్ధరామయ్య తనయుడి సంచలన వ్యాఖ్యలు

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రస్తుతం రాజకీయ జీవిత చరమాంకంలో ఉన్నారని ఆయన కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. బెళగావిలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా యతీంద్ర మాట్లాడుతూ.. 'మా నాన్న రాజకీయంగా చరమాంకంలో ఉన్నారు. ఆయన నాయకత్వాన్ని అందిపుచ్చుకునే లక్షణాలు సీనియర్ మంత్రి సతీశ్ జార్జిహోళికి ఉన్నాయి. మా తండ్రిలా పార్టీ సిద్ధాంతాలు, రాజకీయ నిబద్ధతను పాటించే అలాంటి నాయకుడు రాష్ట్రానికి అవసరం' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించాలని రాయచూరులో పర్యటించిన ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ను విలేకరులు అడగ్గా 'ఈ ప్రశ్న యతీంద్రకే వేయాలి' అని బదులిచ్చారు.



# వికాసానికి, వినాశనానికి మధ్య పోటీ

### బిహార్ ఎన్నికల ప్రచారంలో భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా



బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్ అని విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ రంగాదారీ (దోపిడీ), జంగల్జ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్లోని ఔరంగాబాద్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్ స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పూర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు.

**ఆర్జేడీవి తప్పుడు వాగ్దానాలు: రవిశంకర్ ప్రసాద్**

తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. "2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బడ్జెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారు?" అని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

# బిహార్ మహాగఠ్బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీ

### విపక్షాల్లో కుదిరిన ఏకాభిప్రాయం



బీహార్లో అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న వేళ.. మహాగఠ్ బంధన్ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదిరింది. తేజస్వీ యాదవ్ వైపే భాగస్వామ్య పార్టీలు మొగ్గుచూపాయి. ఆయన నాయకత్వంలో ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. సీఎం అభ్యర్థి గురించి గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. బిహార్ రాజధాని పట్నాలో దీనికి సంబంధించి మీడియా సమావేశం జరిగింది. "తేజస్వీయాదవ్ మా కూటమి అభ్యర్థి, మరి మీ అభ్యర్థి ఎవరు..?" అని ఎన్డీయేకు మహాగఠ్ బంధన్ సవాల్ విసిరింది. సీఎం పేరుతో పాటు ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిని కూడా విపక్ష కూటమి ప్రకటించడం గమనార్హం. వికాశీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు ముకేశ్ సహనీ డిప్యూటీ సీఎం అభ్యర్థి అని కాంగ్రెస్ నేత అశోక్ గహ్లోత్ వెల్లడించారు. ఇదిలాఉంటే. ఈ సమావేశం పోస్టర్లలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఫొటో కనిపించక పోవడం గమనార్హం. కేవలం తేజస్వి ఫొటో మాత్రమే దర్శనమిచ్చింది. "ఇది సంయుక్త మీడియా సమావేశమా..? కానీ ఒక్క ఫొటోనే ఉంది. కాంగ్రెస్, రాహుల్ వారి స్థానమేంటో చూపించారా..?" అని భాజపా వ్యంగ్యాస్త్రాలు సంధించింది.కాగా.. కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీకి దిగింది. ఆర్జేడీ 143 మంది అభ్యర్థులపేర్లను ప్రకటించగా.. సీపీఐ తొమ్మిది, సీపీఐ (ఎం) నాలుగు స్థానాల్లో బరిలోకి దిగుతున్నాయి. ఎనిమిది స్థానాల్లో.. కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్ష పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. దీంతో ఆయా స్థానాల్లో కూటమి అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది. ఈ పరిణామంతో కూటమిలో చీలిక వచ్చిందనే వదంతులకు బలం ఏర్పడింది. అయితే, కూటమి పార్టీలు తమలో తాము పోటీపడతాయా, సయోధ్య కుదుర్చుకొని ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయిస్తాయా అనేది ఆసక్తికరంగా మారింది.

# కరుడుగట్టిన నేరస్తులే ఖతమయ్యారు

### ఢిల్లీ ఎన్‌కౌంటర్‌పై బిహార్ డీజీపీ వినయ్‌కుమార్ ప్రకటన

ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ సిగ్మా గ్యాంగ్ నాయకుడు, మరో ముగ్గురు క్రిమినల్స్ హతమయ్యారు. ఇది బిహార్‌కు చెందిన ముఠా. ఆ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ ఎన్‌కౌంటర్ జరగడం గమనార్హం. దీనిపై బిహార్ డీజీపీ వినయ్ కుమార్ స్పందించారు. వారు కిరాయి హంతకులని తెలిపారు."ఈ గ్యాంగ్ పేరు సిగ్మా అండ్ కంపెనీ వీరు దాదాపు నెలకోసారి నేరాలు చేస్తుంటారు. కాంట్రాక్టు హత్యలకు పాల్పడ్డారు. మరికొద్ది రోజుల్లో బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ గ్యాంగ్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాం. నిఘా వర్గాల నుంచి అందిన సమాచారంతో దిల్లీ పోలీసులను సంప్రదించాం. దిల్లీ, బిహార్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్లో ఈ గ్యాంగ్ ఆచూకీ తెలిసింది. అక్కడకు వెళ్లగా, వారు కాల్పులు జరిపారు. దీంతో జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురు క్రిమినల్స్ హతమయ్యారు. సాధారణంగా వీరు నేరం చేసేముందు రాష్ట్రం వెలుపలకు వెళ్లి ప్లాన్ చేస్తారు. ఆ తర్వాత వచ్చి అమలు చేస్తారు. ఇప్పుడు కూడా అలాగే జరిగి ఉంటుంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వీరి కుట్రలను విజయవంతంగా భగ్నం చేశాం" అని బిహార్ డీజీపీ వినయ్ కుమార్ వెల్లడించారు. ఈ గ్యాంగ్ నాయకుడే రంజన్ పబ్లిక్ అని వెల్లడించారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్లో రంజన్ (25)తో పాటు బిమ్లేశ్ మహతో (25), మనీశ్ పాఠక్ (33), అమన్ ఠాకూర్ (21) హతమయ్యారు. బీహార్‌లోని సీతామర్హితో పాటు ఝార్ఖండ్ యూపీ, నేపాల్ సరిహద్దుల్లో ఈ ముఠా క్రియాశీలకంగా ఉంది. బీహార్లోని బ్రహ్మశ్రీ సేన నాయకులు గణేశ్ శర్మ, మదన్ శర్మ, ఆదిత్యసింగ్‌ల హత్యల్లో సిగ్మా గ్యాంగ్ పాత్ర ఉందని పోలీసులు తెలిపారు. అక్రమ ఆయుధాల సరఫరా, దోపిడీల వంటి కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. గతంలోనే ఓసారి రంజన్‌ను ఎన్ కౌంటర్ చేసేందుకు బిహార్ పోలీసులు ప్రయత్నించగా, అప్పుడు తప్పించుకున్నాడు.






# ట్రంప్ కొత్తవ్యూహం!

**- రెండు రష్యా భారీ చమురు కంపెనీలపై ఆంక్షలు**

**- ఆంక్షలు బెడిసికొడతాయని రష్యా హెచ్చరిక**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై ఆంక్షలు విధించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో టంప్ భేటీ వాయిదా పడిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. యూఎస్ ట్రెజరీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడంవల్లే ఆంక్షలు విధించినట్టు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపైనా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయమని తాను భావిస్తున్నట్టు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అమెరికా మిత్ర దేశాలు తమతో కలవాలని, ఆంక్షలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ట్రెజరీ ప్రకారం.. ఈ చర్య రష్యా తన సైనిక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతోపాటు దాని చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది.. ఇక, ఈయూ కూడా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు 19 ఆంక్షల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. రష్యా ఎల్ఎన్జీపై నిషేధం విధించడం కూడా ఇందులో ఉంది. రష్యానుంచి భారత్ చమురు కొనుగోలు చేసే విషయంపై ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ ఏడాది చివరినాటికి భారత్ రష్యానుంచి చమురు దిగుమతులను భారీగా తగ్గిస్తుందన్నారు. ఇది మంచి చర్య అని వ్యాఖ్యానించారు. ఈమేరకు భారత్‌నుంచి తనకు హామీ వచ్చిందని కూడా తెలిపారు. ఈ విషయంపై ట్రంప్ గత కొన్ని రోజులుగా సొంత ప్రకటనలు చేస్తూ వస్తుండగా.. భారత్ వాటిని ఖండిస్తుంది. అయినా, అగ్రరాజ్యం అధ్యక్షుడు మళ్లీ మళ్లీ ఇలాంటి ప్రకటనలే చేయడం గమనార్హం.

**ఆంక్షలు బెడిసికొడతాయి: రష్యా**

రష్యాకు చెందిన చమురు కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించడాన్ని రష్యా తీవ్రంగా ఖండించింది. ఈ ఆంక్షలు బెడిసికొడతాయని రష్యా విదేశాంగశాఖ ప్రతినిధి మరియా జఖరోవా హెచ్చరించారు. చర్చలు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. "రష్యా చమురు సంస్థలపై అమెరికా విధించిన ఆంక్షలు మాస్కోకన్నా.. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థనే ఎక్కువగా దెబ్బతీస్తాయి. జాతీయ ప్రయోజనాల విషయంలో రష్యాను రాజీపడేలా చేయడంలో ఇటువంటి చర్యలు సఫలీకృతం కావు. పాశ్చాత్య ఆంక్షలను తట్టుకుని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకున్నాం. ఆర్థిక, ఇంధన రంగాల్లో మరింత బలపడతాం. శాంతి చర్చలను కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో పెద్ద అడ్డంకులేమీ లేవు. మీడియా లీక్‌లు, రాజకీయ దురుద్దేశంతో కూడిన ప్రకటనలకన్నా.. దౌత్యమార్గాల ద్వారా ఇవి జరగాలి. పరస్పర గౌరవం, వాస్తవికతతోకూడి ఉండాలి" అని జఖరోవా అన్నారు.

## ది టైం వేస్ట్ వ్యవహారమే: ట్రంప్



ఉక్రెయిన్‌పై యుద్ధం ముగించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం కావడంవల్ల సమయం వృథా చేయడం తప్ప మరేమీ సాధించలేమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఆ ఉద్దేశంతోనే ఆయనతో తన సమావేశాన్ని వాయిదా వేసుకున్నట్టు ప్రకటించారు. ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించేందుకు బుడాపెస్ట్‌లో పుతిన్, ట్రంప్ సమావేశమవుతారని గతవారం అమెరికా, రష్యా అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తనకు సమయం వృథా చేయడం ఇష్టం లేదని, ఏం జరుగుతుందో చూద్దామని ట్రంప్ తాజాగా పేర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అమెరికా నుంచి తోమహాక్ దీర్ఘశ్రేణి క్షిపణుల్ని పొందే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. రష్యాపై ఒత్తిడి తేవాలంటే తమకు ఈ క్షిపణుల్ని అందించాలన్నారు.

## వలసలపై కెనడా కొత్తవ్యూహం

**హెచ్1బి వీసా ఎఫెక్ట్:**



*హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. దాంతో ఈ వీసా అభ్యర్థులను నియమించుకునే విషయంలో అమెరికా కంపెనీలు వెనకడుగు వేస్తున్నాయి. ఈ తరుణంలో కెనడా కొత్త ప్రతిపాదన చేసింది. ఈ ఫీజు పెంపుతో ప్రభావితమైన వారిని ఆకర్షించేందుకు ఇమిగ్రేషన్ విధానంలో మార్పులు చేయనున్నట్టు కెనడా ప్రధాని మార్క్ కార్నీ వెల్లడించారు. రానున్న బడ్జెట్‌లో దానికి సంబంధించిన కొత్త ప్రణాళికను ప్రకటించనున్నట్టు వెల్లడించారు. దేశ సామాజిక, ఆర్థిక అవసరాలకు తగినట్లు వలసలను అనుమతిస్తామని వెల్లడించారు.*

*హెచ్-1బీ వీసా ద్వారా అమెరికా వెళ్లాలని కలలు కనే సాంకేతిక నిపుణులను కెనడావైపు ఆకర్షించడమే ఈ కొత్త ప్రణాళిక లక్ష్యం. మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో విధించిన వలస ఆంక్షలనే ఆ దేశం కొనసాగిస్తోంది. తాజా ప్లాన్ ద్వారా దేశ అవసరాలు, ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకొని తన వలస విధానంలో సవరణలు చేయనున్నట్టు తెలుస్తోంది.*

*కాగా.. అమెరికా ప్రకటించిన లక్ష డాలర్ల ఫీజు పెంపు టెక్ సంస్థల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తోంది. అమెరికాలో చదువుకొని, ఉద్యోగాల కోసం హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకొనే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదంటూ మినహాయింపు ఇచ్చింది. ఈ భారీ మొత్తం ఫీజుతో అదనపు భారం పడనున్న నేపథ్యంలో.. పూర్తిస్థాయి స్పష్టత కోసం చూస్తున్న సంస్థలు హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాన్ని నిలిపివేస్తున్నాయి. అమెరికాకు చెందిన రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్, అమెరికాలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న టీసీఎస్ ఆ తరహా ప్రకటనలే చేసిన సంగతి తెలిసిందే.*

# దమ్ముంటే మాపైకి రా!

**పాక్ ఆర్మీ చీఫ్‌కు టీటీపీ సవాల్**




తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు ఒకవైపు.. అఫ్ఘానిస్థాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు మరోవైపు పాకిస్థాన్‌ను క్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇప్పుడు టీటీపీ పాకిస్థాన్.. ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌ను హెచ్చరించింది. దమ్ముంటే తమను ఎదుర్కోవాలని సవాలు విసురుతూ వీడియోలు విడుదల చేసింది. తమమీదకు సిపాయిలను పంపించడం మానేసి.. ఉన్నతాధికారులే యుద్ధభూమికి రావాలని వ్యాఖ్యలు చేసింది. అలాగే అక్టోబర్ 8న ఖైబర్ పఖ్తూంఖ్వా ప్రావిన్స్‌లో దాడి జరిపిన దృశ్యా లను విడుదల చేసింది. ఒక వీడియోలో కనిపించిన కమాండర్ పేరు కాజిమ్ అని పాక్ అధికారులు వెల్లడించారు. 'దమ్ముంటే మమ్మల్ని ఎదు ర్కో అని అందులో మునీర్‌ను హెచ్చరించాడు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా తీసుకున్న పాక్ అధికారులు కాజిమ్ తలపై 10కోట్ల పాకిస్థానీ రూపాయల రివార్డు ప్రకటించారు. అతడి గురించి సమాచారం ఇచ్చిన వారికి ఆ మొత్తం ఇస్తామని వెల్లడించింది. తన భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులపై అఫ్గానిస్థాన్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

సరిహద్దుల్లో దాడులకు పాల్పడే ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారనే ఆరోపణలను అఫ్గాన్ ఖండించింది. ఆ అంశమే ఇరుదేశాల మధ్య తీవ్ర ఘర్షణలకు దారితీసింది. ఉగ్రవాదుల ఏరివేత పేరుతో ఇటీవల పాక్ చేసిన దాడులపై అఫ్గాన్ ప్రతీకార దాడులు చేసింది. కొన్ని రోజులపాటు జరిగిన ఘర్షణలకు ఖతార్ రాజధాని దోహాలో ముగింపు పడింది. రెండు దఫాలుగా జరిగిన చర్చల్లో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని ఖతార్ విదేశాంగశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

**మత్తులో జోగుతున్న భారతీయుడి అరెస్ట్**



అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భారతీయుడు అరెస్టయ్యాడు. కాలిఫోర్నియాలో జరిగిన ఘటనలో ముగ్గురు మృతికి కారణమయ్యాడని పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అక్రమంగా అగ్రరాజ్యంలోకి ప్రవేశించిన అతడి పేరు జషన్ ప్రీత్ సింగ్ అని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. 21ఏళ్ల సింగ్ ప్రమాద సమయంలో మాదకద్రవ్యాల మత్తులో జోగుతున్నాడని పేర్కొన్నాయి. 2022లో సింగ్ అమెరికాలోకి ప్రవేశించాడు. అప్పుడు కాలిఫోర్నియాలోని బోర్డర్ పెట్రోల్ ఏజెంట్లు అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ పెండింగులో ఉండటంతో అతడిని విడుదల చేశారు. అతడివద్ద చట్టబద్ధమైన ప్రతాలు లేవని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ తాజాగా ధ్రువీకరించింది. కాలిఫోర్నియా ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. "ఆ ఘటనలో సింగ్ కూడా గాయపడ్డాడు. ట్రక్ నడుపుతోన్న సమయంలో అతడు డ్రగ్స్ మత్తులో ఉన్నాడని వైద్యులు వెల్లడించారు" అని హైవే పెట్రోలింగ్ అధికారి వెల్లడించారు. ట్రాఫిక్‌లో కూడా బ్రేక్స్ వేయలేదని ట్రక్ డ్యాష్‌క్యామ్ రికార్డింగును బట్టి తెలుస్తోంది. ఇదిలాఉంటే.. ఆగస్టులోనూ ఇదే తరహా ఘటన జరిగింది. ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. 2018లో అక్రమంగా అగ్రదేశంలోకి ప్రవేశించిన హర్జిందర్ సింగ్ ఆ ఘటనకు కారకుడని తేలింది.

# రెండో వన్డేలోనూ భారత్ ఓటమి



◆ సిరీస్ ఆస్ట్రేలియా కైవసం

అడిలైడ్ వేదికగా గురువారం భారత్‌తో జరిగిన రెండో వన్డేలో 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలి యా విజయం సాధించింది. 46.2 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా 265 పరు గులు చేసి ఘన విజయం సాధించింది. మాథ్యూ షార్ట్(74), కూపర్ కోనోలీ (61), మిచెల్ ఓవెన్(36)లు ఆసీస్ గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఇక భారత్ బౌలర్లలో హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, అర్ష్ దీప్ సింగ్ తలో రెండు వికెట్లు తీశారు. సిరాజ్, అక్షర్ పటేల్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి.. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ (73), శ్రేయస్ అయ్యర్ (61) అర్ధ శతకాలు చేయగా.. అక్షర్ పటేల్ (44) రాణించాడు. శుభ్‌మన్ గిల్ (9), కేఎల్ రాహుల్ (11) విఫలం కాగా.. విరాట్ కోహ్లీ వరుసగా రెండో మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు. వాషింగ్టన్ సుందర్ (12), నితీశ్‌రెడ్డి (8) రాణించలేకపోయారు. గిల్, కోహ్లీ ఒకే ఓవర్లో ఔటవడంతో భారత్ 17 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో రోహిత్, శ్రేయస్ మూడో వికెట్‌కు 118 పరుగుల భాగస్వామ్యం (136 బంతుల్లో) నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. చివర్లో టెయిలెండర్లు హర్షిత్ రాణా (24లి), అర్ష్‌దీప్ సింగ్ (13) మెరవడంతో భారత్ 264 పరుగులు చేసింది. ఇక మూడు వన్డేల సిరీస్‌లో ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ సిరీస్ కోల్పోయింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో భారత్ ఓడిన సంగతి తెలిసిందే. ఇక చివరి మ్యాచ్ అక్టోబర్ 25న శనివారం జరగనుంది.

◆ చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ

భారత జట్టు మాజీ కెప్టెన్, స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ క్రియేట్ చేసిన రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా టూర్‌లో మూడు వన్డేల సిరీస్ తో రీఎంట్రీ ఇచ్చాడు. తొలి మ్యాచ్‌లో క్రికెట్ ఫ్యాన్స్‌ను నిరాశపర్చిన హిట్ మ్యాన్.. రెండో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో రాణించి అద్భుతంగా ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అతడు ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వన్డేల్లో ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టుపై 1000 పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా గురువారం జరుగుతున్న రెండో వన్డేలో హాఫ్ సెంచరీ చేయడంతో రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో రోహిత్ తర్వాత విరాట్ కోహ్లీ(802), సచిన్ టెండూల్కర్ (740), ఎంఎస్ ధోనీ (684), శిఖర్ ధావన్(517) ఉన్నారు. కాగా రోహిత్ ఇప్పటివరకు 275 వన్డేల్లో 11,184 పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలతోపాటు 59 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 264. ఈస్కోర్ 2014 నవంబర్ 13 ఈడెన్ గార్డెన్‌లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో చేశాడు.



## పాక్‌తో రెండో టెస్టులో
## దక్షిణాఫ్రికా విజయం..సిరీస్ సమం

పాక్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 138 పరుగులకు కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 333 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 404 పరుగులు చేసింది. 71 పరుగులు వెనుకబడిన పాక్ రెండో ఇన్నింగ్స్‌లో నాలుగోరోజు 138 పరుగులకు ఆలౌట్ అయింది. 73 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రెండు టెస్టుల సిరీస్‌ను సమం చేసింది.

## వెస్టిండీస్‌తో మూడో వన్డే..
## బంగ్లాదేశ్ గెలుపు: సిరీస్ కైవసం

వెస్టిండీస్‌తో మూడో వన్డేలో బంగ్లాదేశ్ ఘన విజయం సాధించి మూడు వన్డేల సిరీస్‌ను 3-1తో సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 296-8 పరుగులు చేసింది. సౌమ్య సర్కార్ 91, హసన్ 80 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 30.1 ఓవర్లలో 117 పరుగులకు కుప్పకూలింది. కాగా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌ను సొంతం చేసుకుని బంగ్లాదేశ్ చరిత్ర సృష్టించింది. ఇటీవల ఫామ్‌లో లేని వెస్టిండీస్ నిలకడలేని ఆటతో వరుస ఓటములు చవిచూస్తోంది.

# మహిళల ప్రపంచకప్..సెమీస్‌కు భారత్

◆ న్యూజిలాండ్‌పై ఘనవిజయం

◆ స్మృతి మంధాన, ప్రతీకా శతకాల మోత

మహిళా వన్డే ప్రపంచకప్ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో భారత్ బ్యాటర్లు అదరగొట్టారు. సెమీస్‌లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సత్తా చాటింది. ప్రతీక రావల్ (122), స్మృతి మంధాన(95 బంతుల్లో 109) శతకాలు చేయడంతో భారత్ జట్టు నిర్ణీత 49 ఓవర్లకు మూడు వికెట్లు కోల్పోయి 340 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లలో అమేలియా కెర్, సుజీ బేట్స్, రోస్‌మేరీ మైర్ తలో వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా కివీస్ లక్ష్యాన్ని డక్ వర్త్ లూయిస్ పద్ధతిలో 44 ఓవర్లలో 325 పరుగులకు కుదించారు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో భారత ఓపెనర్లు అదరగొట్టారు. స్మృతి మంధాన 88 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. వన్డేల్లో స్మృతికి ఇది 14వ సెంచరీ కావడం విశేషం. సూపర్ ఫామ్‌లో ఉన్న మంధాన 212 పరుగుల వద్ద సుజీ బైట్స్ బౌలింగ్‌లో వెనుదిరిగింది. మరో ఓపెనర్ ప్రతీక రావల్ (122) కూడా సెంచరీ చేసింది. 288 పరుగుల వద్ద ప్రతీకను అమేలియా కెర్ ఔట్ చేసింది. ఆ తరువాత జెమీమా(76), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (10) చివర్లో రాణించడంతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. సెమీస్‌కు చేరుకోవాలంటే కివీస్‌పై టీమిండియా కచ్చితంగా విజయం సాధించాల్సిన మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో దుమ్ము లేపిన భారత్ జట్టు.. బౌలింగ్ లోనూ సత్తా చాటింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కివీస్ నిర్ణీత ఓవర్లలో 278/8 పరుగులకే పరిమితమై ఓటమి చవిచూసింది. ప్రస్తుత ప్రపంచకప్ 2025లో మొదటి మూడు సెమీస్ బెర్త్‌లు ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లాండ్‌లకు ఖరారయ్యాయి. నాలుగో సెమీస్ బెర్త్ కోసం భారత్, న్యూజిలాండ్ పోటీ పడుతుండగా ఈ మ్యాచ్‌లో గెలిచిన భారత్ సెమీస్‌కు దూసుకెళ్లింది. బంగ్లా, పాక్ నిష్క్రమించిన విషయం తెలిసిందే.



# క్యాచ్‌లు డ్రాప్..మా ఓటమికి కారణం: గిల్

ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ వైఫల్యం కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టీమిండియా ఓటమిపాలైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆసీస్ 2 వికెట్ల తేడాతో భారత్‌పై గెలిచింది. ఈ విజయంతో ఆసీస్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. మ్యాచ్ అనంతరం అధికార బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన టీమిండియా శుభ్‌మన్ గిల్.. టాస్ ఓడిపోవడం పెద్దగా ప్రభావం చూపలేదన్నాడు. కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓడిపోయామని తెలిపాడు. శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. తాము పోరాడే టార్గెట్ నే నమోదు చేశామని, కానీ కీలక క్యాచ్‌లు వదిలేస్తే ఎంత పెద్ద లక్ష్యం ఉన్నా కాపాడుకోలేమని అన్నాడు. తొలి మ్యాచ్‌లో టాస్ గెలవడం కీలకం, కానీ ఈ




మ్యాచ్ లో టాస్ అంత కీలకం కాదని గిల్ అన్నాడు. ఇరు జట్లు 50 ఓవర్లు ఆడాయని, 15-20 ఓవర్ల తర్వాత వికెట్ సెటిల్ అయ్యిందని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడని, సుదీర్ఘ విరామం తర్వాత వచ్చి ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం అంత సులువు కాదని రోహిత్ శర్మను ప్రశంసించాడు. మ్యాచ్ ఆరంభంలో పిచ్ బ్యాటింగ్‌కు సవాలుగా ఉందని, కానీ రోహిత్ అద్భుతంగా ఆడాడని గిల్ చెప్పుకొచ్చాడు. అడిలైడ్ వన్డేలో భారత్ మూడు కీలక క్యాచ్‌లు నేలపాలు చేసింది. నితీష్‌కుమార్‌రెడ్డి బౌలింగ్‌లో 24 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మాథ్యూ షార్ట్ ఇచ్చిన క్యాచ్‌ను అక్షర్ పటేల్ జారవిడిచాడు. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో సిరాజ్ క్యాచ్ వదిలేశాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో 7 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను నితీష్ వదిలేశాడు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఫలితం మరోలా ఉండేది. రెండు అవకాశాలతో మాథ్యూ(74) చెలరేగి ఆడి..భారత్ పతనాన్ని శాసించాడు.



# హండ్రెడ్ క్రోర్స్ క్లబ్‌లో డ్యూడ్




సినీ వర్గాలు ఊహించినట్టే 'డ్యూడ్ రూ.100 కోట్ల మార్క్ దాటేసింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు కొత్త పోస్టర్ విడుదలచేసింది. "బాక్సాఫీసు వద్ద డ్యూడ్ సెంచరీ కొట్టింది. దీపావళి సీజన్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది" అని పేర్కొంది. ఈనెల 17న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం 6 రోజుల్లో ఈ కలెక్షన్లు రాబట్టింది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన మూడో చిత్రం 'డ్యూడ్. మమితా బైజు హీరోయిన్. శరత్ కుమార్, నేహాశెట్టి కీలక పాత్రలు పోషించారు. కీర్తిశ్వరన్ దర్శకుడు. ఇంతకుముందు ప్రదీప్ నటించిన 'లవ్‌టుడే', 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సైతం రూ.100 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టడం విశేషం. కోలీవుడ్‌తోపాటు టాలీవుడ్ లోనూ తనకంటూ ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు ప్రదీప్.



# వెల్కమ్.. వెంకీ!

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. సినిమాపై ప్రేక్షకుల్లో అదిరిపోయే అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇక సినిమానుంచి రిలీజైన ప్రమోషనల్ కంటెంట్, ఫస్ట్ సింగిల్ సాంగ్ కూడా సినిమాపై మరింత అంచనాలు పెంచేశాయి. అయితే, ఈ సినిమాలో మరో స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తాడని చిత్ర యూనిట్ గతంలో తెలిపింది. తాజాగా వెంకటేష్ చిత్ర షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. దీంతో వెంకటేష్‌కు మెగాస్టార్ చిరంజీవి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. దీనికి సంబంధించి ప్రోమోను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. వీడియోలో వెంకటేష్ షూటింగ్ సెట్స్‌కు రాగా 'వెల్కమ్ వెంకీ.. మై బ్రదర్' అని చిరంజీవి అనగా.. 'చిరు సార్.. మై బాస్' అని వెంకటేష్ ఒకరినొకరు హత్తుకున్నారు. ఇక ఈ సినిమాలో వెంకటేష్ పాత్ర ప్రేక్షకులను మెప్పించడంతోపాటు సినిమాకు కీలకంగా ఉండబోతుందని మేకర్స్ చెబుతున్నారు. సినిమాలో స్టార్ బ్యూటీ నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న సినిమాను సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ప్రొడ్యూస్ చేస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

# 2006.. శర్వా సినిమాలు నాలుగు

హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఆయన నటించిన గత చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర అనుకున్నస్థాయిలో విజయం అందుకోలేకపోయాయి. దీంతో ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలని శర్వా తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన నటిస్తున్న 'నారీ నారీ నడుమ మురారి', 'బైకర్' చిత్రాలను ముందుగా పూర్తి చేయాలని శర్వా భావిస్తున్నాడు. ఇక ఈ రెండు సినిమాలను 2026లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ కూడా రెడీ అవుతున్నారు. ఈ రెండు సినిమాలతోపాటు సంపత్ నంది డైరెక్షన్‌లో 'భోగి' సినిమాను కూడా వచ్చే ఏడాదిలో రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యాడు శర్వా. అయితే, ఈ మూడు సినిమాల తర్వాత మరో డైరెక్టర్ శ్రీను వైట్లతో సినిమా చేయాలని శర్వా నిర్ణయించుకున్నాడట.



అన్నీ అనుకున్నట్లు కుదిరితే శ్రీనువైట్ల చిత్రాన్ని కూడా 2026లోనే రిలీజ్ చేయాలని ఈ హీరో ప్లాన్ చేస్తున్నాడట. మొత్తానికి 2026లో శర్వానంద్ నాలుగు సినిమాలను రిలీజ్ చేయాలని గట్టిగా ప్లాన్ చేస్తున్నాడు. మరి ఇందులో ఎన్ని సినిమాలు రిలీజ్ అవుతాయి అనేది వేచి చూడాలి.




# లుక్కు.. టైటిల్.. రెండూ అదుర్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న ది 'మోస్ట్ వాంటెడ్' చిత్రం నుండి సాలిడ్ అప్డేట్ వచ్చేసింది. దర్శకుడు హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న పీరియాడిక్ చిత్రంలో ప్రభాస్ నటిస్తుండటంతో ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సినిమాకు సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. సినిమాకు 'ఫౌజీ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. సినిమాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో నటిస్తున్నాడు. పద్మవ్యూహాన్ని ఛేదించే అర్జునుడిగా.. పాండవులకు అండగా నిలిచే కర్ణుడిగా.. విలువిద్యలో ఆరితేరిన ఏకలవ్యుడిగా.. 'ఫౌజీ' యుద్ధానికి సిద్ధమవుతున్నాడు.. అంటూ మేకర్స్ ప్రభాస్ పాత్రను ఎలివేట్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రభాస్ ఫెరోషియస్ లుక్‌తో ఆకట్టుకుంటున్నాడు. సినిమాలో ప్రభాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు పూనకాలు తెప్పించేలా ఉండబోతున్నాయని చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమాలో అందాల భామ ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా.. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

# అత్తగా నవ్విస్తుందట

నటి రేణుదేశాయ్ మాస్ రాజా రవితేజ నటించిన 'టైగర్ నాగేశ్వర్ రావు' సినిమాతో కమ్‌బ్యాక్ ఇవ్వాలని ప్రయత్నించారు. ఆ సినిమాలో సామాజికవేత్త 'హేమలత లవణం' పాత్రలో నటించి మెప్పించారు రేణుదేశాయ్. కానీ, ఆ సినిమా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. దీంతో రేణుదేశాయ్ ఆశించిన సాలిడ్ కమ్‌బ్యాక్ ఆమెకు రాలేదు. దీంతో ఇప్పుడు ఆమె మరోసారి కథల ఎంపికపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఆమెకు చాలా సినిమా ఆఫర్లు వస్తున్నా, తనకు నచ్చిన పాత్ర కోసం ఎదురుచూస్తోందట. ఈ క్రమంలో ఓ కమర్షియల్ సినిమాలో ఒక పాత్ర చేసేందుకు ఆమె అంగీకరించినట్టు తెలుస్తోంది. అయితే, ఈసారి కామెడీ టచ్ ఉన్న పాత్రను ఆమె ఎంచుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. హీరోయిన్ అత్త పాత్రలో నటించేందుకు రేణుదేశాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సినీ సర్కిల్స్ టాక్. ఇంతకీ ఆమె ఓకే చెప్పిన సినిమా ఏమిటి? అందులో హీరో, హీరోయిన్ ఎవరు? వంటి మిగతా విషయాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.





# చరణ్‌కు ఉపాసన మరో గిఫ్ట్

రామ్‌చరణ్ దంపతులు అభిమానులకు గుడ్న్యూస్ చెప్పారు. రెండోసారి తల్లిదండ్రులు కానున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఉపాసన పోస్ట్ పెట్టారు. ఈ దీపావళి తమ ఇంట ఆనందాన్ని రెట్టింపు చేసిందని.. రెట్టింపు ఆశీర్వచనాలు అందాయని ఆనందం వ్యక్తంచేశారు. ఒక క్యూట్ వీడియోను పోస్ట్ చేసిన ఉపాసన.. తమ ప్రేమానురాగాలు రెట్టింపు అయ్యాయని తెలుపుతూ ఈ గుడ్‌న్యూస్ ను షేర్ చేశారు. ఆ వీడియోలో కుటుంబ సభ్యులు, సినీ సెలబ్రిటీలు ఉపాసనకు స్వీట్స్ తినిపిస్తూ ఆమెను ఆశీర్వదించారు. ఇటీవల చిరంజీవి తన నివాసంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ వేడుకకు అగ్ర కథానాయకులు వెంకటేశ్, నాగార్జున దంపతులతో పాటు.. కథానాయిక నయనతార జంట కూడా సందడి చేసింది. తాజా వీడియోలో వీరంతా ఉపాసనను ఆశీర్వదిస్తూ కనిపించారు. దీంతో పండగ రోజు ఈవేడుక జరిగినట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ –ఉపాసన 2012లో వివాహంచేసుకున్నారు. 2023 జూన్‌లో వీరికి పాప (క్లీంకార) పుట్టింది. ఆ చిన్నారిని ఇప్పటివరకూ మీడియాకు చూపలేదు. ఈ విషయంపై ఒకసారి రామ్‌చరణ్ మాట్లాడుతూ.. "ప్రైవసీని తనకు గిఫ్ట్ ఇవ్వాలనుకుంటున్నా. తనకు తానుగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆశిస్తున్నా. వీలైనంత వరకూ ఫేస్ చూపించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తా.. ఎందు కంటే.. ఫలానా వాళ్ల అబ్బాయి అని తెలియడంతో మేం స్కూల్లో ఫ్రీగా ఉండలేకపోయాం. భారంగా అనిపించేది. క్లీంకార అలా భావించకూడదనే ఆమె ఫొటోలు షేర్ చేయడం లేదు" అని చెప్పారు.